WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వ్యక్తి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
వరంగల్
సోమవారం 07 అక్టోబర్ 2024
పేజీలు :8
హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

## ప్రతిభకు వైక్యలం అడ్డుకాదు

- సాధించాలనే పట్టుదలతో దీప్తి కాంస్య పతకం
- ద్రోణాచార్య అవార్డుగ్రహీత, భారత అథ్లెటిక్స్ చీఫ్ కోచ్ నాగపూరి రమేశ్
- జేఎన్ఎస్‌లో ముగిసిన 10వ తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు
- 100 మీటర్స్‌లో హనుమకొండకు చెందిన కైఫ్‌కు గోల్డ్ మెడల్




2 లో



## 57 ఎకరాల్లో..

# 13 అక్రమ వెంచర్లు

- భూపాలపల్లి జిల్లాలో యథేచ్ఛగా రియల్ దందా
- 57 ఎకరాల్లో ఇల్లీగల్ ప్లాటింగ్
- వెంచర్లుగా మారుతున్న వ్యవసాయ భూములు
- అవగాహన లేక నష్టపోతున్న కొనుగోలుదారులు
- ప్రభుత్వ భూములకు నాలా కన్వర్షన్
- అనుమతుల కోసం జోరుగా పైరవీలు
- శిఖం భూమికి అనుమతులు

**జయశంకర్ భూపాలపల్లి**

ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధికారులు నాలా అనుమతులు ఇస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కేంద్రంలోని చెరువు శిఖం భూమికి ఓ రెవెన్యూ అధికారి నాలా అనుమతి ఇవ్వడం దీనికి బలం చేకూరుస్తున్నది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు వ్యవసాయ, సర్కారు భూముల్లో వెంచర్లు చేయడానికి నాలా అనుమతుల కోసం -

మిగతా 3లో




## పండుగ తర్వాతే..

# బతుకమ్మ చీరెలు

- ఇప్పుడు వచ్చినవి పంపిణీ చేయొద్దని ఆదేశాలు.. మొన్న ఆరు జిల్లాలకేనంటూ సర్కారు ప్రకటన
- 27 జిల్లాల ఆడబిడ్డల ఆగ్రహం తప్పదని వెనుకడుగు.. పంపిణీ ఆపాలని టీఎస్‌హెచ్‌డబ్ల్యూఎస్ ఎండీ ఉత్తర్వులు
- ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో నిలిచిన చీరెల పంపిణీ.. అనాలోచిత నిర్ణయాలతో పండుగ పూట మహిళల నిరాశ

-2లో

# 57 ఎకరాల్లో.. 13 అక్రమ వెంచర్లు

-మొదటిపేజీ తరువాయి

జోరుగా పైరవీలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే చెరువు శిఖం భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చి ఫ్లాట్లు చేసి విక్రయించిన రియల్ వ్యాపారులు అదే దారిలో మరో అడుగు ముందుకు వేస్తున్నట్లు సమాచారం. జిల్లా కేంద్రంలో 57 ఎకరాల్లో 13 ఇల్లీగల్ వెంచర్లు చేసి ప్లాట్ల విక్రయాలు జరుపుతున్నారు. అయితే అధికారుల నుంచి చర్యలు లేకపోవడంతో రియల్టర్లు తమ వ్యాపారాన్ని యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. అంతేకాకుండా వ్యవసాయ భూములు ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లుగా మారుతున్నాయి.

**చెరువు శిఖానికి నాలా అనుమతి**

భూపాలపల్లి మండలం కొంపెల్లి శివారు 209 సర్వే నంబర్‌లోని గోరంట్ల కుంట చెరువు శిఖానికి రెవెన్యూ అధికారులు నాలా అనుమతి ఇచ్చినట్లు నీటి పారుదలశాఖ అధికారులు గుర్తించారు. చెరువు శిఖం మొత్తం 22.32 ఎకరాలు ఉండగా ఇందులో నాలుగు ఎకరాలు కబ్జాకు గురైనట్లు తెలిపారు. ఇదే సర్వే నంబర్‌లో వేంకటేశ్వర దేవాలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఆర్ అండ్ బీ అతిథి గృహాన్ని సుమారు 5 ఎకరాల్లో నిర్మించారు. కాగా, మరో 3.32 ఎకరాల్లోని శిఖం భూమి ఆక్రమణదారుల చేతుల్లోకి వెళ్లింది. 209 సర్వే నంబర్‌లో చెరువు శిఖం భూమి ఉండగా పక్కనే 213, 208 సర్వే నంబర్లలో పట్టా భూములు ఉన్నాయి. ఇది అక్రమార్కులకు కలిసొచ్చింది. 208, 213 సర్వే నంబర్ల పేరుతో చెరువు శిఖం భూమికి రెవెన్యూ అధికారుల నుంచి నాలా అనుమతి పొంది ఏకంగా రిజిస్ట్రేషన్ చేయించారు. గత కొన్నేళ్లుగా ఈ ఆక్రమణ తతంగం జరుగుతున్నప్పటికీ, ఇటీవలి కాలంలోనే రియల్ వ్యాపారులు ఓ రెవెన్యూ అధికారి కనుసన్నల్లో నాలా అనుమతి పొంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిసింది. అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపితే మరిన్ని సర్కారు భూములు బయటపడే అవకాశం ఉందని స్థానికులు చెప్పుకుంటున్నారు. గోరంట్లకుంట సమీపంలో సుమారు 10 గుంటల చెరువు శిఖం భూమిని ఓ పోలీస్ అధికారి కొనుగోలు చేసినట్లు సమాచారం.

**57 ఎకరాల్లో.. 13 అక్రమ వెంచర్లు**

జిల్లా కేంద్రంలో 57 ఎకరాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎలాంటి అనుమతులు లేకుండా 13 వెంచర్లు చేశారు. గుడ్ మార్నింగ్ స్కూల్ సమీపంలో 143 సర్వే నంబర్‌లో రెండు ఎకరాల్లో ఒక వెంచర్, కేటీకే 8 ఇట్నంక్లైన్ రోడ్డులో 172,173 సర్వే నంబర్లలో రెండు ఎకరాల్లో ఒకటి, కుందూరుపల్లి గ్రామ రోడ్డు వెంట 174, 175 సర్వే నంబర్లలో నాలుగు ఎకరాల్లో మూడు, 181 సర్వే నెంబర్‌లో ఐదు ఎకరాల్లో ఒకటి, ఏఎస్‌ఆర్ గార్డెన్ వెనుక వైపు 309, 310, 319, 320 సర్వే నెంబర్లలో 25 ఎకరాల్లో మూడు, సన్‌వ్యాలీ పాఠశాల దగ్గర 146 సర్వే నెంబర్‌లో 14 ఎకరాల్లో మూడు, భాస్కర్‌గడ్డలో 361 సర్వే నంబర్‌లో ఐదు ఎకరాల్లో ఒక వెంచర్‌ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అక్రమార్కుల దృష్టి పట్టణంలోని 170 సర్వే నంబర్లపై పడింది. ఈ సర్వే నంబర్‌లోని అసైన్డ్ భూమికి పట్టాలు ఇవ్వడంపై రెవెన్యూ అధికారులు విచారణ జరుపుతున్నారు.

# పండుగ తర్వాతే.. బతుకమ్మ చీరెలు

బతుకమ్మ.. తెలంగాణ ఆడబిడ్డలకు అతిపెద్ద పండుగ. సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీక అయిన పూలపండుగను సంబురంగా జరుపుకోవాలని కోరుకునే ప్రతి మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరాశను మిగిల్చింది. పండుగను వైభవంగా నిర్వహించుకు నేందుకు గత కేసీఆర్ సర్కారు ప్రత్యేకంగా నిధులు విడుదల చేయడంతో పాటు ఏటా 18 ఏళ్లు నిండిన వారందరికీ పండుగకు ముందే చీరెలు పంపిణీ చేస్తే రేవంత్ సర్కారు మాత్రం పండుగను చిన్నచూపు చూస్తోంది. ఇటీవల ఆరు జిల్లాలకే( ములుగు, మహబూబాబాద్ సహా) చీరెలను పరిమితం చేసి రెండు రోజులు హడావిడి చేసిన సర్కారు.. మంగళవారం నుంచి పంపిణీ నిలిపివేసి పండుగ తర్వాత ఇవ్వాలని ఉత్తర్వులు ఇచ్చింది. మిగతా 27 జిల్లాల మహిళల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని భావించి వెనుకడుగు వేసింది. అయితే పండుగ అయిపోయిన తర్వాత బతుకమ్మ చీరెలు ఇవ్వడం ఎందుకుని ఆడబిడ్డలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో చీరెలు మళ్లీ మూలనపడగా, అధికారులు సైతం పునరాలోచనలో పడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలకు చీరెలు కరువయ్యాయి. పండుగ తర్వాత చీరెలను పంపిణీ చేస్తామని జీవోను జారీ చేయడంతో ఆడబిడ్డలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పండుగ వస్తుందని ప్రభుత్వానికి తెలియదా? పండుగ అయిపోయినంక ఇచ్చి ఎందుకని చీవాట్లు పెడుతున్నారు. మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకొని రాష్ట్రంలోని ములుగు జిల్లాతో పాటు మరో ఐదు జిల్లాలకు చీరెల పంపిణీ చేపట్టగా ముచ్చటగా రెండు రోజులకే ఆగిపోయింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఉన్న ఆడబిడ్డల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని భావించిన ప్రభుత్వం ఈ ఆరు జిల్లాల్లో సైతం మొత్తానికే చీరెల పంపిణీ నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేస్తూ జీవోను విడుదల చేయడంతో గ్రామ పంచాయతీలకు చేరిన చీరెలు స్టోర్ రూమ్‌లలో మూలుగుతున్నాయి. అధికారులు సైతం చేసేదేమీ లేక వచ్చీపోయే మహిళలకు సమాధానాలు చెప్పలేక సతమతమవు తున్నారు. పండుగ అయిపోయిన తర్వాత 15వ తేదీ నుంచి చీరెల పంపిణీ ఉంటుందని వారికి సమాధానం చెప్పలేక తలలు పట్టుకుంటున్నారు.

**ఆడబిడ్డల ఆగ్రహం తప్పదని..**

బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్రంలోని ఆరు జిల్లాల స్వయం సహాయక సంఘంలోని మహిళా సభ్యులకు, 18 ఏళ్లు నిండిన గిరిజన ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెల పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ నెల 6న ములుగు, మహబూబాబాద్, ఆదిలాబాద్, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల జిల్లాల మహిళలకు ఇచ్చేందుకు రాష్ట్ర చేనేత సహకార సంఘం నుంచి చీరెలను సరఫరా చేసింది.

గత ప్రభుత్వ హయంలో ఎన్నికల సందర్భంగా పంపిణీ చేయకుండా చేనేత సహకార సంఘం వద్ద మిగిలి ఉన్న బతుకమ్మ చీరెలకు అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఫొటోలను, బతుకమ్మ చీరెల పేరును మార్చి తెలంగాణ ఆడపడుచుల చీరెల పంపిణీ పథకం పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఫొటోలతో స్టిక్కర్లను అంటించి ప్యాకింగ్ చేసిన చీరెలు ఆయా జిల్లాలకు చేరాయి. ఈ నెల 7న మహిళా సంఘాల వీఓ గ్రూప్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు, గిరిజన ఆడబిడ్డలకు పంపిణీని ప్రారంభించారు.

గత ప్రభుత్వం ఇచ్చిన చీరెలే ఇప్పుడు ఇచ్చారని, వాటికి వీటికి తేడా లేదని, పేరు, ఫొటోలు మార్చి ఇవ్వడం ఏమిటని తీసుకున్న మహిళలు ఆవేదనతో వెళ్లినట్లు తెలిసింది. అందరికీ ఇవ్వకుండా కొందరికి ఈ మాత్రం ఎందుకు ఇవ్వాలని బాహాటంగానే అన్నట్లు సమాచారం. కేవలం ఆరు జిల్లాలోనే ఇస్తే రాష్ట్రంలోని మిగతా ఆడబిడ్డల నుంచి ఆగ్రహం తప్పదని ప్రభుత్వం భావించగా అప్పటికప్పుడు రాష్ట్ర చేనేత సహకార సంఘం ఎం.డీ శైలజా రామయ్యర్ ఉత్తర్వులను జారీ చేసి ఆయా జిల్లాల కలెక్టర్లకు పంపించారు. దీంతో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు చీరెల పంపిణీ నిలిపివేశారు. కాగా, ఉత్తర్వుల్లో బతుకమ్మ పండుగ తర్వాత ఈ నెల 15 నుంచి చీరెలు పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మొత్తానికి అధికారుల అనాలోచిత చర్యలతో బతుకమ్మ పండుగకు ఎంపిక చేసిన ఆరు జిల్లాలోని మహిళలతో పాటు ఇతర జిల్లాలోని మహిళలకు తీవ్ర నిరాశ ఎదురైందని చెప్పవచ్చు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో కాంగ్రెస్ ప్రభుత్వం మరోమారు ప్రభుత్వ పథకాల అమలులో విఫలమైందని ఆడబిడ్డలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతిభకు వైకల్యం అడ్డుకాదు

హనుమకొండ

ప్రతిభకు అంగవైకల్యం అడ్డుకాదని, సాధించాలనే పట్టుదల ఉంటే ఎంతటి లక్ష్యానైనా చేధించవచ్చని ద్రోణాచార్య అవార్డుగ్రహీత నాగపూరి రమేశ్ అన్నారు. హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 10వ తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి మం ది క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చాటారు. 100 మీటర్స్‌లో హనుమకొండకు చెందిన క్రైఫ్ గోల్డ్ మెడల్ సాధించాడు. రెండోరోజు జరిగిన పోటీల్లో హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి, ఆర్యవైశ్య రాష్ట్ర అధ్యక్షుడు గట్టు మహేశ్‌బాబు పాల్గొని విజేతలకు మెడల్స్ అందజేశారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ద్రోణాచార్య అవార్డు గ్రహీత, భారత అథ్లెటిక్స్ చీఫ్ కోచ్ నాగపూరి రమేశ్, పారాఒలింపిక్స్ కాం స్య పతకం విజేత దీప్తి జీవన్‌జీ పాల్గొని విజేతలకు మెడల్స్ అందించారు. అనంతరం రమేశ్ మాట్లాడుతూ పారాఒలింపిక్స్‌లో దీప్తి కాంస్య పతకం సాధించి ప్రపంచంలోనే ఓరుగల్లు ఖ్యాతిని చాటి చెప్పిందని గుర్తుచేశారు. దీప్తికి పేదరికం అడ్డురాలేదని వైకల్యంతో కుంగిపోకుండా పతకం సాధించిందన్నారు. దీప్తి మా ట్లాడుతూ ప్రభుత్వం క్రీడాకారులకు అండగా ఉండి ప్రోత్సహించాలన్నారు. పారాఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి, డీవైఎస్‌వో గుగులోత్ అశోక్‌కుమార్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వరద రాజేశ్వర్‌రావు, వరంగల్ అధ్యక్షుడు మూగల కుమార్‌యాదవ్, డాక్టర్ మురళీధర్, పగడాల వెంకటేశ్వర్‌రెడ్డి, వంశీరెడ్డి, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, కోచ్‌లు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో రూ. 1 కోటి పలుకుతున్న కిలో డ్రగ్..

**హైదరాబాద్ :** తెలంగాణలో బహిరంగ మార్కెట్లో ఎంఫిట మైన్ ముడి ధరలు కిలో రూ. 1 కోట్ల నుంచి రూ. 2 కోట్ల వరకూ పలుకుతున్నట్లు పోలీసులు సోమవారం తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం. డిమాండ్ ను బట్టి దళారులు ఈ ధరలను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ ముడి సరుకును ల్యాబ్ కు తరలించి ఎండీఎం తయారీకి ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. కూకట్పల్లి లో ఎంఫిటమైన్ తయారీ చేస్తున్న వారిని అరెస్టు చేయడంతో వివరాలు వెలుగులోకి వచ్చాయి.

## పోలీసుల ఆధ్వర్యంలో జాబ్ మేళ

**మహబూబాబాద్ :** పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మహబూబాబాద్ జిల్లాలోని ఎ బి పంక్షన్ హాల్ లో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్ తెలిపారు. గూడూరు సిఐ బాబూరావు గూడూరు కొత్తగూడ గంగారాం మండలాలకు చెందిన నిరుద్యోగ యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళా నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ థర్డ్ ఐటీ గ్రూమింగ్ ఎక్సలెన్స్ సౌజన్యంతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 50 కంపెనీలకు పైగా పాల్గొంటాయని, కనీస వేతనం రూ.12 వేల నుంచి ఉంటుందన్నారు. పదో తరగతి, ఇంటర్, డిప్లమా, ఐటీఐ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్, ఫార్మసీ విద్యార్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాబ్ మేళా కు వచ్చే యువకులకు ఉచిత బస్సులు ఏర్పాటు చేయటం జరిగిందని సిఐ బాబూరావు పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నల్గొండ :** నల్లగొండ జిల్లా పరిధిలోని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నాగార్జునసాగర్ లోని తన నివాసంలో.. కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమా నుల మధ్య కేక్ కట్ చేసి.. అందరికీ ధన్యవాదములు తెలిపారు. తన జన్మదినం సందర్భంగా.. శు భాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ జైవీర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన పీఏసీఎస్ డైరెక్టర్

-నేటి ప్రమాణ స్వీకారానికి తరలి రండి


**ఆత్మకూరు, అక్టోబర్ 08, (ప్రజా జ్యోతి):**



ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్ గా ఎన్నికైన బీరం సునంద సుధాకర్ రెడ్డి కి ఆత్మకూరు పీఏసీఎస్ డైరెక్టర్ దుగ్యాల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపాడు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. గతంలో ఆత్మకూరు సొసైటీ చైర్మన్ గా వ్యవహరించి, రైతుల కష్టాలు తెలిసిన మనిషి సునంద సుధాకర్ రెడ్డి అన్నారు. సునంద సుధాకర్ రెడ్డి దంపతులకు మార్కెట్ చైర్మన్ పదవి అందించి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మరింత న్యాయం చేసిందన్నారు. నియోజక వర్గంలో అన్ని మండలాల ప్రజలతో ఎంతో సాన్నిహిత్యం కలిగి ఉండి, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ఎంతో కృషి చేసినట్లు ఆయన గుర్తు చేసారు. వీరి కష్టాన్నీ గుర్తించి చైర్మన్ పదవి అందించిన వర్ధన్నపేట, పరకాల ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపాడు. ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవానికి మూడు మండలాల రైతులు, వివిధ పార్టీల నాయకులు భారీగా తరలి రావాలని కోరాడు.

## గూడెప్పాడ్ లో పర్యటించిన కూడా చైర్మన్ ఇనుగాల

-అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్న ఇనుగాల



**ఆత్మకూరు, అక్టోబర్ 08, (ప్రజా జ్యోతి):**

ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ లో వరంగల్ కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి పర్యటించారు. కాంగ్రెస్ యూత్ రాష్ట్ర నాయకుడు ఓరుగంటి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గ మాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మహా అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగస్వాములు అవుతున్న గూడెప్పాడ్ గ్రామస్తులను అభినందించారు. నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. గూడెప్పాడ్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలైన మండల నాయకుడు కాడబోయిన మహేష్ ను పరామర్శించి క్షేమ సమాచారం తెలుసుకున్నారు. మహేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# ఎంపీలకు ఆహ్వానం అందించిన ఉత్సవ సమితి





**వరంగల్ సిటీ, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి):**

విజయదశమి (దసరా) రోజున అత్యంత వైభవంగా ఉర్సు గుట్ట రంగలీల మైదానంలో నిర్వహించే దసరా వేడుకలకు రావాల్సిందిగా మంగళవారం వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య మరియు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లకు దసరా ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ నగరంలోని రంగలీల మైదానంలో తెలంగాణ రాష్ట్ర అతిపెద్ద పండుగైన సద్దుల బతుకమ్మను ఆడపడుచులు అత్యంత భక్తిశ్రద్ధలతో 9 రోజులు నిర్వహించుకుంటారని, అట్టి వేడుకలకు ప్రభుత్వం తరపున అన్ని సహాయ సహకారాలు అందేలా అధికారులకు ఆదేశాలు ఇస్తానని తెలిపారు. రాజ్య సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ రంగలీల మైదానంలో నిర్వహించే దసరా వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా పేరుపొందిందని అన్నారు. ఇట్టి వేడుకలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపురి సంజయ్ బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, కోశాధికారి మంద వెంకన్న గౌడ్, సహ కోశాధికారి శివమూర్తి, ఉపాధ్యక్షులు గోనే రాంప్రసాద్, కోటేశ్వర్ మరియు కార్యదర్శిలు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో రైతాంగ ఉద్యమాల బలోపేతంకై కార్యాచరణ

-రైతు వ్యతిరేక మనువాద పాలకులపై పోరాటాలు ఉదృతం

-ఎస్ కె ఎం దక్షిణాది రాష్ట్రాల సంయుక్త సమావేశంలో ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

**నర్సంపేట:ప్రజాజ్యోతి**




రైతాంగాన్ని రక్షించి దేశాన్ని కాపాడేందుకురాజకీయాలకతీతంగా రైతులను, కూలీలను ఐక్యం చేసి రైతు వ్యతిరేక మనువాద పాలకుల విధానాలపై పోరాటం తీవ్రతరం చేయడానికి క్షేత్రస్థాయి కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం) దక్షిణాది రాష్ట్రాల సంయుక్త నాయకత్వ సమావేశాలు రెండు రోజులపాటు బెంగళూరులోని గాంధీభవన్ లో జరిగాయి. ఈ సమావేశానికి తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు, కర్ణాటక,పాండిచ్చేరి రాష్ట్రాలు, రైతు సంఘాల రాష్ట్ర నాయకత్వాలు ప్రతినిధులుగా హాజరై రైతుల స్థితిగతులు పాలకుల విధానాలు రైతు ఉద్యమాలపై చర్చించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ, పాలకులు ఎన్నికల్లో లబ్ధి పొందడానికి కొన్ని ఉచిత పథకాలు ప్రవేశపెట్టి, శ్రమకు తగిన ప్రతిఫలం కల్పించకుండా అధికార పబ్బం గడుపుకుంటున్నారని, ఈ క్రమంలో ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని రైతులు పంటలు పండిస్తే పంటకు సరైన గిట్టుబాటు ధర కల్పించకుండా కనీస మద్దతు ధర అమలు చట్టం చేయకుండా పరోక్షంగా వ్యాపారులకు, పెట్టుబడుదారులకు దళారులకు అండగా నిలు స్తున్నారని, ఈ క్రమంలో రైతన్న అప్పుల పాలై ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూ ఆత్మహత్య చేసుకుంటున్నారని, ఐనా ప్రభుత్వాలు కనికరించకుండా ఉత్పత్తి ఖర్చులు పెంచి జీఎస్టి పేరుతో దోచుకుంటుందని, ఆందోళన వ్యక్తం చేశారు. అప్పుల పాలైన రైతుల రుణాలను మాఫీ చేయకుండా రైతుల నుంచి సంపదను దోచుకునే పెట్టుబడుదారులకు రాయితీలు కల్పిస్తూ,అవసరమైతే కోట్లాది రూపాయల రుణాలను సైతం మాఫీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను, దేశాన్ని రక్షించడానికి ఢిల్లీ తరహా చారిత్రాత్మక పోరాటాలను దేశవ్యాప్తంగా చేపట్టాలని అందులో భాగంగానే క్షేత్రస్థాయిలో రైతులందరినీ ఐక్యపరిచే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు రాష్ట్ర, జిల్లా సంయుక్త సమావేశాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సంయుక్త కిసాన్ మోర్చా తీసుకునే కార్యక్రమాలను జయప్రదం చేయడానికి అన్ని రైతు సంఘాలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో ఆయా రాష్ట్రాల రైతు సంఘాల ప్రతినిధులతో పాటు తెలంగాణ రాష్ట్ర నాయకులు వల్లెపు ఉపేందర్ రెడ్డి ఎన్ రెడ్డి హంసారెడ్డి కుసుంబా బాబూరావు సింగతి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# బిట్స్ కళాశాలలో ఆయుధ పూజ

**నర్సంపేట:ప్రజాజ్యోతి**

నర్సంపేట మండలం లక్నెపల్లి బిట్స్ కళాశాలలోని మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో దసరా సందర్భంగా ముందస్తుగా ఆయుధ పూజను మంగళవారం నిర్వహించారు. విభాగంలోని వివిధ పరికరాలకు పూజలు చేశారు. ప్రిన్సిపాల్ హరిహరన్, స్టూడెంట్స్ డీన్ ఫణీంద్ర, హెచ్.వో.డీ రాధాకృష్ణ, సౌజన్య తదితరులున్నారు.



# బంజారాల ఉనికిని ప్రపంచానికి చాటిన ప్రధాని నరేంద్ర మోడి

**ప్రధాన మంత్రి సమస్త బంజారా సమాజం రుణపడి ఉంటుంది : సీతారాం నాయక్**

**నర్సంపేట:ప్రజాజ్యోతి**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బంజారులపై ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలపై పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశానికి విచ్చేసిన మాజీ ఎంపీ ప్రో..అజ్మీరా సీతారాం నాయక్ మాట్లాడుతూ 75 సంవత్సరాలు దాటిన స్వతంత్ర భారతదేశంలో ఏ ప్రధానమంత్రి నోట రాని బంజారాల ఇతిహాసం మాట, దేశ ప్రధాన మంత్రి మోడీ నోట,సంవత్సరాలు గా దాగి ఉన్న బంజారాల ఇతిహాసాన్ని వెలికి తీసి,బంజారాల ఉనికిని ప్రపంచానికి చాటిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడి,దేశ చారిత్రక గ్రంథాలలో చరిత్ర రూపం దాల్చ నున్న బంజారాల ఇతిహాసం అంతరించే దశ పొంచి ఉన్న బంజారాల ప్రకృతి పరమైన సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు 900 కోట్ల రూపాయలతో 'నగారా' పేరుతో మహారాష్ట్ర, పౌరాగడ్ లొ మ్యూజియం స్థాపన బంజారా త్యాగధనులు హాతిరాం బాబాజీ, సంత శ్రీ సేవాలాల్ మహారాజ్,లక్కీషా బంజారా దేశ హితం కోసం చేసిన కృషి మరువలేనిది.ప్రధాన మంత్రి సమస్త బంజారా సమాజం రుణపడి ఉంటుంది అన్నారు. బంజారాల గురించి మేము చెప్పిందే నిజమైనది.ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్, మాజీ ఎంపీ అన్నారు.అఖండ భారత దేశంలో ఆదిమ బంజారా కు భరత ఉపఖండానికి ఎంత చరిత్ర ఉందో బంజారాలకు అంతే చరిత్ర ఉంది. వీరి సంస్కృతి సంప్రదాయాలు హరప్పా, సింధు నాగరికతను పోలి ఉన్నాయి.గూడు లేని పక్షుల, అక్షరబద్ధము కానీ బంజారా భాష మాట్లాడుతూ, బ్రతుకుతెరువు కొరకు సంచార జీవన వలవర్చుకున్న బంజారా లు పశువులను రవాణా సాధనాలుగా 'లదని' రవాణా వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. రహదారులు సృష్టించుకుంటూ, కష్టకాలంలో ఉన్న దేశ ప్రజలకు, సైనికులకు నిత్యవసర, అత్యవసర సరకులు, వస్తువులు అందించి జాతీయ రహదారుల సృష్టికర్తలుగా పేరు తెచ్చుకున్నారు.అత్యంతదేశ భక్తులైన బంజారా లు దేశ హితం కోసం దేశ నిర్మాణం, రక్షణ, పురోగతిలో పాల్గొన్న ఎందరో వీర యోధులు, ఆధ్యాత్మిక గురువులు తనువులు చాలించిన చరిత్రకెక్కక కనిపించని పునాదిరాళ్లుగా ఉన్నారు.75 సంవత్సరాలు దాటిన స్వతంత్ర భారతదేశంలో బంజారా లకు ఉన్న ఘన చరిత్ర వెలుగులోకి రాక గాలిలో దీపంలా వేలాడుతున్న పట్టించుకునే నాధుడు లేడు. బంజారాల దాగి ఉన్న ఇతిహాసం దేశ ప్రధాన మంత్రి గౌరవనీయులు శ్రీ నరేంద్ర మోడీ నోట రావడం దేశంలోని ఒకే బంజారా భాష,వేష, భూషణ కలిగిన 12 కోట్ల బంజారాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది.దేశ చారిత్రక గ్రంథాలలో చరిత్ర రూపం దాల్చ నున్న బంజారాలఇతిహాసం కానీ మా అదృష్టవషత్తు మహారాష్ట్ర, వాశిం జిల్లా, మానోర తాలుక, పౌరదేవి గ్రామం లో ఈ నెల 05-10-2024 న సంత్ సద్గురు సేవాలాల్, దండి మేరామా ( పౌరాదేవి) పేరు మీద 9 వందల కోట్ల రూపాయల వ్యయం తో బంజారాలు దైవ సమానంగా భావించే నంగారా పేరు తో భవన్ ను నిర్మించి ప్రారంభించారు. అందులో మా సంస్కృతి సంప్రదాయాల ప్రతిబింబించే విధంగా మ్యూజియం ను ప్రారంభించారు.ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఈ మహత్తర కార్యక్రమం నెరవేర్చిన దేశ ప్రధానమంత్రి మోడీ దేశ విదేశాల్లోని యావత్ బంజారా జాతి పక్షాన హృదయ పూర్వక ధన్యవాదాలు అన్నారు



స్వతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు దాటిన మన భారతదేశంలో దాదాపు 12 కోట్లు ఒకే వేష, భాష, భూషణ, కళారూపాలు కలిగిన ఆదిమ బంజారాల వారసులు ముఖ్యంగా 21 రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో విస్తరించి ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 10% గా ఉన్న గిరిజనుల జనాభాలో ఉన్న బంజారా లు 79 శాసనసభ నియోజకవర్గాలలో శాసనసభ్యుల గెలుపు ఓటములను నిర్ధారించే శక్తి సామర్థ్యాలు కలిగి ఉన్నారు. కారణంగా బంజారాలపై అవగాహన లేక కొందరు అనేక అనుమానాలు, అవమానాలు, చేసిన భరిస్తూ వస్తున్నారు. ఏడుకొండల వెంకటేశ్వర స్వామి జగన్నాటక సూత్రధారికి బాలాజీగా నామకరణం చేసి, ప్రధాన పూజారిగా సేవలందించి, తిరుమలలోనే సజీవ సమాధి అయిన స్వామి పరమ భక్తుడు నిత్యం బోఫ్ భండారో తో పూజించబడుతున్న బాధావత్ ఆశారాం బల్జోత్ (హాథిరాం బావ) బంజారా బిడ్డ అని స్వయానా ఈ దేశ ప్రధాని ప్రకటించడం మా అదృష్టం. బంజారా భాషను రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చాలి సంత సద్గురు సేవలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా దేశవ్యాప్తంగా నిర్వహించాలి.అధిక బంజారా జనాభా కలిగిన తెలంగాణ రాష్ట్రంలో సేవాలాల్ మహారాజ్ పేరుతో ఆధ్యాత్మిక కేంద్రాన్ని నెలకొల్పాలి. శ్రీహతి రామ్ మఠానికి ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటుకు చర్య తీసుకోవాలి.భారీ ఎత్తున 9-10-2024రోజున నర్సంపేట పట్టణంలో ఉదయం 11 గంటల కు వరంగల్ రోడ్డు చౌరస్తాలో నరేంద్ర మోడీ పాలాభిషేకం జరుగును మరియు బంజారా సోదరులు అధికసంఖ్యలోపాల్గొనవలసిందిఅని అన్నారు. ఈ కార్యక్రమానికి బి బి పాటిల్ రాష్ట్ర నాయకులు ముఖ్య నాయకులు,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ,కాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి ప్రతాప్,నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నరసింహరాములు,వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,వరంగల్ జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోత్ వీరన్న, రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు ,వరంగల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదూవ రంజిత్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్ ,వరంగల్ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ,ఉపాధ్యక్షులు కొంకీస విగ్నేష్ కౌన్సలర్లు జుర్రు రాజు ,బోడ గోల్యా, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూర్ సందీప్, నర్సంపేట ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోత్ రాజేందర్, ఎర్ర రాజు, మురహరి విజయ్, మామిడాల రమేష్, వివిధ మండలాల అధ్యక్షులు మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# హర్యానా లో బీజేపీ గెలుపు అభివృద్ధి కే ప్రజల పట్టం



**తొర్రూరు, అక్టోబర్ 8 ( ప్రజా జ్యోతి )**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగామంగళవారం తొర్రూరు లో స్థానిక అంగడి సెంటర్ వద్ద బీజేపీ మెగా మెంబర్ షిప్ డ్రైవ్ నిర్వహించారు.బీజేపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది అని తెలిపారు.ప్రపంచ అగ్ర ధేశాలకు ధీటుగా ఆర్థిక వ్యవస్థ ను పటిష్టం చేసి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు అని వికసిత భారత్ లక్ష్యం గా మోడీ నిరంతరం కృషి చేస్తున్నారాన్నారు. బీజేపీ చేపట్టిన సభ్యత్వ నమోదు కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది అని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అనేక ఉచిత పథకాలను, అమలు చేయలేని హామీలను ప్రజలు నమ్మడం లేదని ఈరోజు ప్రకటించిన ఎన్నికల ఫలితాలు దీనికి నిదర్శనం అని, హర్యానా లో కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు పన్నినా,ఉచితానుచిత పథకాలు,ఎన్ని గ్యారెంటీలు ప్రకటించినా ప్రజలు బీజేపీ కి పట్టం కట్టి మరోసారి నరేంద్ర మోడీ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు అని తెలిపారు.సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, జిల్లా కార్యదర్శి రచ్చ కుమార్, పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,గట్టు రాంబాబు,నూకల నవీన్, శీలం శ్రీనాథ్ , పప్పుశెట్టి సంతోష్, కుమ్మరికుంట్ల శివ,కక్కెర్ల సురేష్, నరసింహ చారి, భాస్కరా చారి, తదితరులు పాల్గొన్నారు .ద

# పీఆర్టీయూ రాష్ట్ర శాఖలో తొర్రూరుకు భారీ ప్రాతినిధ్యం

**తొర్రూరు, అక్టోబర్ 8 ( ప్రజా జ్యోతి )**

హైదరాబాద్ లోని ఎస్ ఎన్ ఆర్ కన్వెన్షన్ లో మంగళవారం జరిగిన పీ ఆర్ టీయు టీఎస్ రాష్ట్ర శాఖ సర్వ సభ్య సమావేశం లో తొర్రూర్ మండలానికి భారీ ప్రాతినిధ్యం లభించింది. మండలంలో పని చేస్తున్న ఉపాధ్యాయుల్లో అసోసియేట్ అధ్యక్షులు గా దుబ్బాక శ్రీధర్ రెడ్డి, మద్ది లింగమూర్తి, ఎ వెంకట కరుణాకర్ రెడ్డి, ధరావత్ శంకర్ నాయక్ , రాష్ట్ర కార్యదర్శి గా అక్కిరెడ్డి జయపాల్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పీఆర్టీయూ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు పింగళి శ్రీపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తమకు రాష్ట్ర శాఖలో అత్యున్నత గౌరవం లభించిందని దీనితో తమపై బాధ్యత మరింత పెరి గిందన్నారు. విద్యార్థులకు పాఠ్యంశాల బోధనతో పాటు ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.




ఈ సందర్భంగా వారిని మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సంకా బద్రినారాయణ, మిర్యాల సతీష్ రెడ్డి, తొర్రూర్ మండల శాఖ అధ్యక్షుడు జినుగ విప్లవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పులి ముత్తిలింగం పీఆర్టీయూ బాధ్యులు కొల్లూరు అశోక్, జి శ్రీనివాస్, ఎం డీ యాకుబ్ అలీ, ఎం డీ రంజాన్, కె అశోక్ రెడ్డి, కె కృష్ణ , జి సుమన్, తదితరులు అభినందించారు.

# మొబైల్ ఫోన్ ను చేదించిన పోలీసులు

**చిట్యాల( ప్రజా జ్యోతి)**

అక్టోబర్8,మండల కేంద్రానికి చెందిన శనిగరపు మొగిలి కొంతకాల క్రితం తనకు ఉండబడిన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. ఇట్టి విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ నందుఫిర్యాదు చేయగా. కానిస్టేబుల్స్ లాల్ సింగ్, కోమల లు సి ఈ ఐ ఆర్ పోటల్ ద్వారా మొబైల్ ఫోన్ హైదరాబాదులో




ఉన్నట్లు గుర్తించారు.మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితుడు శనిగరపు మొగిలి కి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై జి శ్రావణ్ కుమార్ 2 ఎస్సైఎండి శాఖాన్,ట్రైనీ ఎస్సైలు వారిని అభినందించారు.

# మహిళ ప్రాణం తీసిన కటాక్షపూర్ పెద్ద చెరువు మత్తడి



-బైక్ పై నుండి పడి మహిళ మృతి
-అధికారుల నిర్లక్ష్యానికి మహిళ మృతి

**ఆత్మకూరు, అక్టోబర్ 08, (ప్రజా జ్యోతి):**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కటాక్షపూర్ చెరువు మత్తడి పోసింది. దీంతో కటాక్షపూర్ పెద్ద చెరువు మత్తడి లో భారీ గుంతలు ఏర్పడ్డాయి. జాతీయ రహదారి కావటంతో ఇసుక లారీలతో పటు అనేక భారీ వాహనాలు రాక పోకలతో చెరువు మత్తడిలో భారీ గుంతలు ఏర్పడ్డాయి. మత్తడిలో ఏర్పడిన గుంతల కారణంగా మహిళ ప్రాణాలు కోల్పోయింది.



స్థానికుల కథనం ప్రకారం .. ఆదివారం హౌస్ బూజుర్గ్ గ్రామానికి చెందిన నీలం కుమార్ (కేసీఆర్) అతని భార్య నీలం స్రవంతి (32) తో కలిసి టీవీఎస్ ఎక్స్ఎల్ పై వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వెళు తున్నాడు. ఈ క్రమంలో కటాక్షపూర్ పెద్ద చెరువు మత్తడి వద్దకు చేరుకోగానే ముట్టడిలో ఉన్న గుంతలో బైక్ అదుపు తప్పింది. దీంతో నీలం స్రవంతి బైక్ పై నుండి కింద పడింది. ఆమె తలకు గాయం కావటంతో, తల పగిలి చెవుల నుండి తీవ్ర రక్త స్రావం కలిగింది. వెంటనే స్థానికులు వరంగల్ లోని హాస్పిటల్ కు తరలించారు. కాగా స్రవంతి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. అధికారుల నిర్లక్ష్యానికి మహిళ బలి అయ్యిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువు మత్తడి పోసిన తరువాత ఏర్పడిన గుంతలను పూడ్చి ఉంటే స్రవంతి ప్రాణాలు బలి కాకుండా ఉండేవంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సంతోష్ తెలిపారు.

# 6వరోజు మహాలక్ష్మి దేవి అవతారంలో దుర్గాదేవి

**నర్సంపేట:ప్రశజాజ్యోతి**



నర్సంపేట నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలోగల పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమం 6వరోజు అత్యంత వైభవంగా జరిగినది ఈరోజు మహాలక్ష్మి దేవి అవతారంలో పూజలు గావించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ పోచమ్మతల్లి మహిళా ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో వేద పండితులు నిశాంత్ శర్మ అయ్యగారిచే జరిపించగ అమ్మవారి విగ్రహ దాత కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం నియోజకవర్గం వార్డులోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో సుఖసంతోషాలతో వుండాలని కోరుకోవడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో వార్డులోని అమ్మవారి భక్తులు నాగిశెట్టి ప్రణీత,తాళ్లపల్లి కళ్యాణి, మామిడాల యాదమ్మ, మామిడాల కవిత, అదర్ సండే రమాదేవి,కోలా పద్మ, వేముల సునిత,పాముసురి స్వరుప,వలుస శారద,బండి మాదవి,రావుల స్వరుప, రాళ్ళబండి సరోజన, సూత్రపు సరిత,బిట్ల రమ్యశ్రీ,కొలువుల వసంత,లలిత,లచ్చమ్మ, ద్యాగల ప్రియంక,మమిడాల సరోజన,ఇప్ప గణేష్,తది తరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశిస్సులు పొందడం జరిగినది.

# నేడు ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

-దామెర క్రాస్ నుండి ఎమ్మెల్యే బైక్ ర్యాలీ

**ఆత్మకూరు, అక్టోబర్ 08, (ప్రజా జ్యోతి):**
నేడు ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. గూడెప్పాడ్ గ్రామంలోని ఆత్మకూరు మార్కెట్ ఆవరణలో జరిగే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఇతర నాయకులతో కలిసి దామెర క్రాస్ నుండి బైక్ లపై ర్యాలీగా గూడెప్పాడ్ మార్కెట్టు వరకు చేరుకోనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్ ఒక ప్రకటనలో తెలిపాడు. నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రైతులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని రమేష్ కోరాడు.




# సంతోషి మాతా దేవాలయంలో పంచసూక్త పారాయణ హెూమం



**నర్సంపేట:ప్రజాజ్యోతి**
నర్సంపేట లోని సర్వాపురం శ్రీ సంతోషి మాతా ఆలయంలో శ్రీ దుర్గా శరన్నవారాత్రి ఉత్సవాల్లో శ్రీ అమ్మవారు స్కంద మాతా అవతారంలో ఉన్నారు కార్యక్రమం లో భాగంగా వికాస తరంగిని వారి శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణము జరిగింది, తోలుత ఆలయ అర్చకులు దేవీ ఉపాసకులు గట్టు.నరాయణా చార్యులు శ్రీనివాసా చార్యులు ఉత్సవములో భాగంగా దుర్గ అమ్మవారికి హయాగ్రీవ, మరియు నరసింహ స్వామి వార్లకు పంచామృత అభిషేకం కుంకుమ అర్చన పంచ సూక్త పారాయణము, శ్రీ లక్ష్మి నారసింహ హెూమం పూర్ణాహుతి, పూజధికాలు ఘనంగా జరిగాయి.అందరూ భక్తులచె శ్రీ దుర్గామాతా యే నమః అనిపించారు. ఈకార్యక్రమం విటి బాధ్యులు రూపావతి రంగనాధ స్వామి, చెరుకుపల్లి. శ్రీనివాస్ స్వామి, శ్రీమతి, నారాయణ మ0చాల.వేణు కాత్రేవుల. చక్రపాణి, సుజాత, దారవాత్ దేవి, మండ.రాజు,మమత,బయ్యాల.స్వరూప, జెట్టి. రజిత, సంధ్యారాని, సరళ, పాల్గొని కార్యక్రమం తీర్ధ ప్రసాదం తొ ముగిసింది.

# నర్సంపేట ఆర్టీసి డిపో ఉద్యోగుల బతుకమ్మ సంబురాలు



**నర్సంపేట:ప్రజాజ్యోతి**
టిజిఎస్ ఆర్టీసి నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి ఆధ్వర్యంలో డిపో ఆవరణలో మహిళా ఉద్యోగులు అందరు కలిసి రంగు రంగుల పూలు తీసుకువచ్చి బతుకమ్మలు భక్తి శ్రద్దలతో పూజ చేసి పూలతో బతుకమ్మ లను పేర్చి భక్తి కోలాటలతో, నృత్యాలు చేసి ఘనంగా బతుకమ్మ సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్, ట్రాఫిక్ సూపర్ వైజర్, నారాయణ, సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఐ గన్మెన్ చేయూత

**చిట్యాల( ప్రజా జ్యోతి)అక్టోబర్ 8,**
మండల కేంద్రానికి చెందిన బుర్ర మహేష్ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా స్థానిక సీఐ గన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న పులి అశోక్ గౌడ్ నిరుపేద అయిన మృతుడి కుటుంబ సభ్యులకు మానవతా దృక్పథంతో 50 కేజీల బియ్యాన్ని అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు.



# భూపాలపల్లి లో ఘనంగా బాలగోపాల్ సార్ వర్ధంతి

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, అక్టోబర్ 8.

మంగళవారం రోజున భూపాలపల్లి లోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో,సభాధ్యక్షులు దాసరి జనార్ధన్ ఆధ్వర్యంలో మానవ హక్కుల నేత డాక్టర్ కే బాలగోపాల్ సార్ 15 వ వర్ధంతి సభ జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు హరికృష్ణ రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శి రాజు పాల్గొన్నారు,ఈ సభను ఉద్దేశించి గట్టయ్య మాట్లాడుతూ,ఉత్తర తెలంగాణకు వెన్నుముక లాంటి సింగరేణి ప్రాంతం కార్మిక వర్గానికి బాలగోపాల్ సార్ కు కార్మిక వర్గానికి పేగు బంధం ఉంది.సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకత్వంలో గోలేటి నుండి మొదలుకొని మణుగూరు వరకు సింగరేణి పరిరక్షణ కార్మిక హక్కులు ఓపెన్ కాస్ట్ గనులతో జరిగే విధ్వంసంతో మానవ మనుగడకే భవిష్యత్తులో కష్టారీతంగా మారే ప్రమాదం ఉందని ప్రభుత్వాలు ప్రజలకు వారధిగా ఉండాలి అంటూ ప్రభుత్వాలను ప్రశ్నించిన తన చూపిన నిక్కచ్చి తనం మనలో మనం చేసే పనిలోని ఉండాలని తన చూపిన ఆశయాలు మన ముందు ఉన్నాయని గ్రహించి మనవనరులు మన ఉద్యోగాలు మన నీళు భవిష్యత్ తరాల కొరకై మనం తన ఆశయాల సాధనలో ముందుకు పోవాలని మాట్లాడారు మానవ హక్కుల వేదిక రాష్ట్ర కమిటీ నాయకులు హరికృష్ణ మాట్లాడుతూ ఆదివాసి తెగల హరిజన గిరిజన ప్రాంత ప్రజలను ఉంచుతూ భూసాన్న ఆధిపత్య కులాలు రేపిస్తూ సమాన పని విధానం అభివృద్ధి చెందాలని దానికై దిశ నిర్దేశం చేస్తూ బ్రాహ్మణిజ భూస్వామ్య విధానం ప్రశ్నిస్తే ప్రజల గొంతుకై ప్రజలంతా చేస్తూ పల్లె



ప్రాంతాల నుండి దేశాల వరకు తను అడియేని పాదం లేదని అంటే పేద ప్రజలు తనకు ఎంత మక్కువ ఉందని దేశ సంపద పిడికెడు మంది పెట్టుబడిదారుల చేతిలో ఉండకూడదని దేశ సంపద ప్రతి పౌరుడికి అందాలని పరి స్తపించేవారు తన చూపిన ఆశయాలు మన ముందు ఉన్నాయని గ్రహించి మన వనరులు మన ఉద్యోగాలు మన నీళ్లు భవిష్యత్ తరాలకు కొరకై మనం తన ఆశాల సాధనలో ముందుకు పోవాలని కొని యాడారు.ఈ కార్యక్రమంలో వణపాకల దిలీప్, ,కర్ణాటక సమ్మయ్య రత్నం కిరణ్,మారేపల్లి మల్లేష్ ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులుముంజల బిక్షపతి వివిధ ప్రజా సంఘాల నాయకులుచల్లగురుగుల సంజీవ్ ,నరసన్న నామల శ్రీనివాస్ శ్రీధర్ అక్కల బాబు చంద్రగిరి శంకర్ శీలపాక నరేష్ పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**- ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదలకు అండ**

**- భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు**

వాజేడు, ప్రజాజ్యోతి:

ములుగు జిల్లా వాజేడు మండలంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు విస్తృతంగా మంగళవారం పర్యటించి మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 15 కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ పేదలకు అండగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేస్తామని తెలిపారు. మారుమూల గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని విద్యా, వైద్యం, సాగునీరు, త్రాగునీరు, వ్యవసాయం, ప్రాజెక్టు లు, గిరిజన సంక్షేమం, మహిళా సంక్షేమం తదితర అనేక సంక్షేమ పథకాలకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం వాజేడు నుండి గుమ్మడిదొడ్డి వెళ్లే రహదారిని పరిశీలించారు. అలాగే మండల కేంద్రంలోని ఐదు రైతుల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ కాలిపోవడంతో రైతులు ఈ విషయాన్ని ఎమ్మెల్యేకు తెలపడంతో విద్యుత్ శాఖ సిఎండితో ఫోన్లో మాట్లాడి రైతులకు ఐదు ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతులు చేపించాలని రైతులకు అందుబాటులో



ఉండాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే 2020, 21 ట్రైకర్ లోన్లు ఆగిపోవడంతో ఎమ్మెల్యేకి అవి త్వరగా మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్, ఎంపీడీఓ విజయ, డిటి రాహుల్ చంద్ర వర్మ , ఆర్ఐ కుమారస్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాట్ల ప్రసాద్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, జగన్ బాబు, మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత, కాకర్లపూడి కళ్యాణ్, ఎస్కే షబ్బీర్, ఎస్.కె ఖాజావలి, రాణి మేకల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.కుమార్, వాజేడు ఎస్ఐ రుద్రారపు హరీష్ ఆధ్వర్యంలో సిఆర్పిఎఫ్, సివిల్ పోలీస్ లు బందోబస్తు నిర్వహించారు.

# తహసిల్దార్ విధులను అడ్డుకున్న వారిపై కేసులు నమోదు

వరంగల్ సిటీ, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :



ప్రభుత్వ అధికారి విధుల నిర్వహణకు ఆటంకం కలిగించిన వారిపై కేసులు నమోదైన ఘటన మంగళవారం నగరంలోని ఎనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే నగరంలోని ఎనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్ఆర్ నగర్ లో బతుకమ్మ ఉత్సవాల ఏర్పాటు కోసం ప్రభుత్వ భూమి స్థల పరిశీలనకు వరంగల్ మండల తాహసిల్దార్ మమ్మద్ ఇక్బాల్ సిబ్బందితో వెళ్ళారు. ఎస్ ఆర్ నగర్ కి చెందిన కేతిరి రాజశేఖర్, కేతిరి లావణ్య అక్కడి ప్రజలను మహిళలను రెచ్చగొట్టి అధికారులు ఇండ్లు కూల్చి వేస్తున్నారని తప్పుడు ప్రచారం చేసి ప్రజలను రెచ్చగొట్టి వారిని తీసుకుని వచ్చి ప్రభుత్వ అధికారులను అడ్డుకొని వారిపై దాడికి ప్రయత్నించారని వరంగల్ తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఎవరైనా సరే ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని ఏనుమాముల ఇన్స్పెక్టర్ ఏ రాఘవేందర్ ఈ సందర్భంగా తెలిపారు తెలిపారు.

# దామెర మండల కేంద్రంలో మహిళా ఉద్యోగుల బతుకమ్మ వేడుకలు

**-బహుమతులు అందించిన ఎంపీడీవో**



దామెర, అక్టోబర్ 08, (ప్రజా జ్యోతి):

దామెర మండల కేంద్రంలో మహిళా ఉద్యోగుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఐసీడీఎస్, ఐకెపి, రెవెన్యూ ఇతర డిపార్మెంట్ లలోని మహిళా ఉద్యోగులు మంగళవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఉత్తమ బతుకమ్మ పేర్చిన మహిళా ఉద్యోగులకు బహుమతులు అందించారు. వివిధ పూలతో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు తెలిపే విధంగా ఏర్పాటు చేసిన డిపార్మెంట్ వారికీ బహుమతులు అందించారు. దీంతో మహిళా ఉద్యోగుల్లో ఎంతో ఉత్సాహం కనిపించింది. మొదటి బహుమతి ఐసీడీఎస్, రెండవ బహుమతి ఐకెపి, మూడవ బహుమతి రెవెన్యూ డిపార్మెంట్ లకు చెందిన మహిళా ఉద్యోగులు అందుకున్నారు. మహిళా ఉద్యోగుల బతుకమ్మ వేడుకలు మండల కేంద్రంలో పలువురిని ఆకర్షించాయి.

# మిల్స్ కాలనీ సీఐగా జూపల్లి వెంకటరత్నం

వరంగల్ సిటీ, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి):



నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ నూతన సిఐగా జూపల్లి వెంకటరత్నం మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ మల్లయ్యను మల్టీ జోన్ కు బదిలీ చేయడంతో ఆ స్థానంలో వెంకటరత్నంను నియమించారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీలేకుండా పనిచేస్తామన్నారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకు ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు.ద

# గుగులోత్ అనూష తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపిన భూక్యా వెంకన్న

సంగెం,అక్టోబర్08(ప్రజాజ్యోతి):



మండలంలోని నల్లబెల్లి గ్రామంలోని జగ్గునాయక్ తండాకు చెందిన బంజారా అమ్మాయి గుగులోత్ అనూష తండ్రి వెంకట్ తల్లి రాజమ్మ వారి తల్లి తండ్రులు వ్యవసాయం చేసుకుంటు వారి జీవన్నానని గడుపుతూ వారి కూతుర్ని పై చదువులను చదివిచ్చి తల్లి దండ్రుల పేరు గౌరవం దాకిచ్చుకుంది,ఈమెకు స్కూల్ అస్సిటెంట్(సోషల్ స్టడీ )54ర్యాంక్ దక్కిచుకోవడం జరిగింది,ఈ శుభ సందర్భంగా జగ్గునాయక్ తండా వాసులు బీజేపీ సంగెం మండల ప్రధాన కార్యదర్శి భూక్యా వెంకన్న తల్లీ తండ్రులను స్వీట్ తినిపించి శు భాకాంక్షలు తెలిపారు

## డిగ్రీ ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరు బాధ్యతగా ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలి

**యూత్ కాంగ్రెస్ మాజీ అసెంబ్లీ అధ్యక్షులు గజ్జెల రమేష్.**



**భీమదేవరపల్లి అక్టోబర్ 8 ప్రజా జ్యోతి :**

కరీంనగర్ ,అదిలాబాద్ ,మెదక్ నిజాంబాద్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 2021 కంటే ముందు డిగ్రీ పూర్తి చేసిన వారందరూ విధిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని గతంలో ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకున్న వారు కూడా తప్పనిసరిగా మళ్లీ ఇప్పుడు నమోదు చేసుకోవాలని దీనికి చివరి తేదీ నవంబర్ 6 తేదీ వరకు ఉందని ,దీనికి కావలసినవి ఏదైనా డిగ్రీ మెమో, లేదా ప్రొవిజినల్, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డు ,ఒక ఫోటో, ఫోన్ నెంబర్ ,మెయిల్ ఐడి తో తమ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకొని విధిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకోవాలని దీనికి ప్రతి గ్రామాన ఉచితంగా ఆన్లైన్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం చేస్తున్నామని దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఉచిత నమోదుకై సంప్రదించవలసిన నంబర్ 9885146183 అని యూత్ కాంగ్రెస్ మాజీ అసెంబ్లీ అధ్యక్షులు గజ్జల రమేష్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు జక్కుల అనిల్, తాళ్లపల్లి కిరణ్, రొడ్డ అజయ్ ,ఉల్లాల మహేష్, మేదరి సదానందం, రాజు, అలీ భాష జబ్బర్ అలీ ఆఫ్రిద్ తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక శక్తులకు సహకరించవద్దు

**– పేరూరు ఎస్ఐ కృష్ణ ప్రసాద్**



**వాజేడు, ప్రజాజ్యోతి:**

అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ నిషేధిత మావోయిస్టులకు ఎవరు సహకరించవద్దని మంగళవారం పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ అన్నారు. పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టులకు సహకరించిన వారిని పోలీస్ స్టేషన్ కి పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. గతంలో తెలుసో తెలియకో సహకరించారని, ఇకముందు ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ఏమైనా ప్రజా సమస్యలు ఉంటే పోలీస్ శాఖకు తెలియపరచాలని, పరిష్కరించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. ఇకపై ఎవరు కూడా అసాంఘిక శక్తుల మాయమాటలు విని వారికి సహకరించవద్దని అలా సహకరించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.

**వెంకటాపురం అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.వెంకట్రావు మంగళవారం వెంకటాపురం మండలంలో పర్యటించారు.తాసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి మంజూరైన పదిమంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కళ్యాణ లక్ష్మి పథకం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలైన దళిత,గిరిజన,బిసి,ఓబీసీలకు చెందిన తెలంగాణ యువతుల వివాహాల కోసం రూ.1,00,116 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు.పేద కుటుంబాల ఆర్థిక ఇబ్బందులను తగ్గించడానికి ముఖ్యంగా బాల్యవివాహాలను నిరోధించడంలో ఈ పథకం ఎంతో మేలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామని తెలిపారు.భద్రాచలం నియోజకవర్గంలో ఉన్న ప్రతి మారుమూల గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలియజేశారు.అనంతరం కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ మైదానంలో జరుగుతున్న క్రికెట్ పోటీలను తిలకించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు తాసిల్దార్ లక్ష్మీ రాజయ్య,ఎంపీడీవో రాజేంద్రప్రసాద్,రాజకీయ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్,సీనియర్ నాయకులు



పిఏసిఎస్ చైర్మన్ చిడెం.మోహన్ రావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మన్యం.సునీల్ బాబు,చిడెం. శివ,మాజీ జెడ్పిటిసి పాయం రమణ,బాలసాని.వేణుగోపాల్, పిల్లారిశెట్టి.మురళి,మద్దుకూరి. ప్రసాద్,అచ్చా.నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసిలు కొండపర్తి. సీతాదేవి,గార్లపాటి.రవి, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా వెంకటాపురం సి.ఐ బండారి.కుమార్,ఎస్సై కొప్పుల.తిరుపతిరావు ఆధ్వర్యంలో సివిల్,సిఆర్పిఎఫ్ జవాన్లు బందోబస్తు నిర్వహించారు.

# పౌర హక్కుల నేతకు ఘన నివాళి.

**– ఏఎన్ఎస్ ఆధ్వర్యంలో బాలగోపాల్ 15 వ సంస్మరణ సభ.**

**వెంకటాపురం అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం పౌర హక్కుల సాధన కోసం అహర్నిశలు శ్రమించిన మహోన్నత వ్యక్తి బాలగోపాల్ అని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నర్సింహా మూర్తి అన్నారు.పౌర హక్కుల నేత బాలగోపాల్ 15 వ సంస్మరణ సభ మంగళవారం ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో వెంకటాపురం సొసైటి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీనియర్ ఉపాధ్యాయులు ఎట్టి.బాబురావు,చింత. సర్వేశ్వరరావు,సిద్ధబోయిన. సర్వేష్,కుర్సుంటి.చిరంజీవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నరసింహమూర్తి మాట్లాడుతూ..బాలగోపాల్ గతంలో న్యాయస్థానంలో తీర్పులు జరిగి,అన్యాయానికి గురైన ఆదివాసీల పక్షాన న్యాయ పోరాటం చేసి రెస్ జ్యుడికేటా అనే న్యాయ సూత్రాన్ని సాధించినట్లు నర్సింహా మూర్తి తెలిపారు.దీని ద్వారా మళ్ళీ కోర్టులో కేసు ఓపెన్ చేసి న్యాయం కోసం పోరాటం చేసే అవకాశం ఉందన్నారు.ఒకే మనిషి ఒకే విలువ ఉండాలని పోరాటం చేశారని అన్నారు.డబ్బు,పలుకుబడి,కులాన్ని బట్టి విలువ ఇవ్వకూడదని బాలగోపాల్ అభిప్రాయం వ్యక్తం చేసినట్లు నర్సింహా మూర్తి తెలియజేసారు.ఎట్టి.బాబురావు మాట్లాడుతూ..ఆదివాసీ,బడుగు బలహీన వర్గాల హక్కుల గొంతుక అయి పాలకులను ప్రశ్నించాడని తెలియజేసారు.రాజ్యాంగ బద్ధమైన,న్యాయ మైన శాంతి యుత పోరాటం చేయడంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు.ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థులకు పాఠాలతో పాటు సమాజాన్ని పట్టి పీడిస్తున్న రుగ్మతల పైన పోరాటం చేసినట్లు ఆయన తెలిపారు.అరుదైన గణిత మేధావి అన్నారు.ఆదివాసీ చట్టాలు అయిన 1/70,పెసా చట్టాల అమలు



కోసం ఆదివాసీల పక్షాన పోరాటం చేసినట్లు చింత.సర్వేశ్వరావు పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వేలాది ఎకరాల భూములను ఆదివాసీలకు దక్కడానికి బాలగోపాల్ పోరాటమే కారణం అన్నారు.ఆయన జీవిత ప్రయాణం ఎంతో ఆదర్శవంత మైనదని,న్యాయవాదిగా అణగారిన వర్గాల కోసం న్యాయ పోరాటం చేసినట్లు తెలిపారు.పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం నిలుపుదల చేయాలని బాలగోపాల్ పాదయాత్ర చేసాడని,ప్రతి మనిషికి కనీస మానవ హక్కులు అవసరం అని తుడుందెబ్బ జిల్లా నాయకులు కుచ్చింటి.చిరంజీవి అన్నారు.మొట్ట మొదటి సారిగా బాలగోపాల్ సేవల గురించి ఈ ప్రాంత ప్రజలకు పరిచయం చేసిన ఏఎన్ఎస్ నాయకత్వానికి ధన్యవాదములు తెలిపారు.ఆదివాసీల పైన వలస గిరిజనేతరుల మూక దాడులు పెరుగడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దబోయిన.సర్వేశ్వర్రావు మాట్లాడుతూ.. బాలగోపాల్ చరిత్రను పాఠ్యం శాల్లో పొందు పరచాలని కోరారు.తద్వారా ఆయన నిస్వార్థ సేవలు ప్రజలకు తెలిసే అవకాశం ఉందన్నారు.ఈ శాతాబ్దపు చరిత్ర గతిని మార్చిన గొప్ప నాయకుడు అన్నారు.జిఓ 3 ని సాధించుటలో బాలగోపాల్ కృషి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వాజేడు మండల అధ్యక్షులు మొడెం. నాగరాజు,వెంకటాపురం మండల కార్యదర్శి చేలే.రాజేష్,గొంది.కామేష్,ప్రశాంత్, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# చలో హన్మకొండ కలెక్టరేట్ ముట్టడి పెద్ద ఎత్తున కదలి రండి....

**భీమదేవరపల్లి అక్టోబర్ 8 ప్రజా జ్యోతి :**

చలో కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టులో తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ మాదిగ ఉప కులాలను మోసం చేయడమేనని నిరసిస్తూ నేడు ఛలో హనుమకొండ కలెక్టరేట్ ముట్టడి నీ విజయవంతం చేద్దాం. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి హనుమకొండ జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ,మట్ల వెంకటస్వామి మాదిగ ఎం ఆర్ పి ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నక్క సునీల్ మాదిగ, రేణికుంట్ల బిక్షపతి రాష్ట్ర నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ మాడుగుల ఎల్లా ,ఎమ్మార్పీఎస్ సీనియర్ కళాకారుడు వారికిల్ల సదానందం మాదిగ, మాడుగుల ప్రభుదాస్ మండల నాయకులు, గూటం కోటి ఎం ఇ ఎఫ్ నాయకులు, పచ్చ నూరి కర్ణాకర్ అంబేద్కర్ సంఘం నాయకులు, జయరాజు ఎమ్మార్పీఎస్ నాయకులు, కమలాకర్, మాడుగుల జయకర్, కదారి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ





-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, అక్టోబర్ 8.**

మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు శాఖల మహిళా ఉద్యోగులు తయారు చేసిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులతో బతుకమ్మ ఆడారుఈ సందర్బంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, తెలంగాణ పండుగల్లో బతుకమ్మకు ప్రత్యేక స్థానం ఉందని, మన పండుగ, మన సంస్కృతి ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక ఈ బతుకమ్మ అని అన్నారు. ప పూలను దేవతగా పూజించి ప్రకృతిని ప్రేమించే ఏకైక పండుగ బతుకమ్మ అని ఈ పండుగకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్నదని తెలిపారు.బతుకమ్మ పండుగ ఎంతో గనమైన పండుగని ఈ పండుగ మన తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తుందని అన్నారు. ఆడపడుచులు బతుకమ్మ పండుగ ను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ మన సంస్కృతికి అద్దం పడుతున్నదని,బతుకమ్మ పండుగను అందరు సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ అధికారిని శైలజ, సునీత, మెప్మా డి ఎం సి రాజేశ్వరి మరియు అన్ని శాఖల మహిళా ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కల్మషం లేని స్నేహం కోసం ఎల్లప్పుడు నా గుండెల్లో మీరందరూ - సమ్మయ్య గౌడ్ చిలువేరు






-మనందరి జ్ఞాపకాన్నిచ్చే ఫోటో ఫ్రేమ్ పంచే అవకాశం నాకిచ్చినందుకు ధన్యుడను....సమ్మిగౌడ్

**కేసముద్రం, అక్టోబర్ 08(ప్రజాజ్యోతి):**

కేసముద్రం మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో 1997-98 బ్యాచ్ స్నేహితులకు వారి బాల్య మిత్రులు చిలువేరు సమ్మయ్య గౌడ్ క్లాస్మేట్స్ అందరూ కలిసి దిగిన ఫోటో ను అధ్యక్షులు శాగంటి రాములు,ప్రధాన కార్యదర్శి వెంకట్ కన్నా, కోశాధికారి గొట్టం లక్ష్మణ్ మరియు సభ్యుల సమక్షంలో 131 మంది బాల్య మిత్రులకు అందజేశారు.కాగా వీరి సంఘం 2006 లో ఏర్పాటు చేసుకున్నారు.ఈ సందర్భంగా సమ్మిగౌడ్ మాట్లాడుతూ,అమ్మ ప్రేమ, స్నేహం ఈ రెండే జీవితంలో ముఖ్యం,తరాలు మారినా చెరిగిపోని అందమైన స్వప్నం స్నేహం,దూరం పెరిగినా, దేశం దాటినా మరిచిపోలేని మధుర జ్ఞాపకం స్నేహం,సారుప్య భావాలు గల వ్యక్తుల మధ్య చిగురించే కుసుమం స్నేహం, కాలాలు మారినా, కష్టాల చీకట్లో నీడ లా తోడు గా నిలిచేది స్నేహం,జీవిత చరమాంకం వరకు మనకు అమృత జల్లులు పంచె గొప్ప బంధం స్నేహం !!ఇలాంటి బాల్య స్నేహం మీతో గడిపిన మధుర క్షణాలు జీవిత సుకృతంమన పదవ తరగతి క్లాస్మేట్ లు అందరం జూన్ 23 వ తారీకున మనమందరం కలిసి మన బాల జ్ఞాపకాలను పంచుకున్న తీరు అమోఘం ,అనిర్వచనీయం.... మన ఉపాధ్యాయులను గౌరవించుకున్న ,సత్కరించుకున్న తీరు వారి జీవితం లో తృప్తినిచ్చే మధుర క్షణం.మనమందరం కలివిడితో ఆ రోజు గడిపిన రోజు నా జీవితంలో మర్వని రోజు..ఈ రోజు ఉన్నవాడు..మరు క్షణానికి ఏమైతాడో ఏమో అలాంటి తరుణంలో మన మదరం కల్సి దిగిన ఫోటో ఒక అందమైన జ్ఞాపిక ఆ మరవని రోజు క్షణం ఎల్లప్పుడూ మన వెంటే ఉండాలని మన జ్ఞాపకాన్ని బందించిందే ఈ ఫోటో మనందరి ఇండ్లలో ఆ జ్ఞాపిక పదిలం...ఆ జ్ఞాపికను బహుకరణగా 131 మంది మన మిత్రులందరికీ పంచే అవకాశం నాకిచ్చినందుకు నాకు పూర్వ జన్మ సుకృతం గా భావిస్తున్నాను. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శాగంటి రాములు, ప్రధాన కార్యదర్శి వెంకట్ కన్నా,కోశాధికారి,గొట్టం లక్ష్మణ్,సభ్యులు గొట్టం సుభాష్, గొట్టం సతీష్, బుల్లోడు చందర్, పులిగిల్ల కిరణ్, కొండబోయిన అశోక్, యాకూబ్ పాషా, బాలాజీ, మేనక, కవిత, శారద, సునీత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# జీవంజి దీప్తి ప్రతిభ యువతకు స్ఫూర్తిదాయకం

- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

**వరంగల్ సిటీ, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి):**

ద్రోణాచార్య అవార్డు గ్రహీత రమేష్, ఇటీవల పారా ఒలంపిక్స్ లో కాంస్య పథకం సాధించిన జీవంజి దీప్తి లు మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ను కలెక్టరేట్లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశానికి క్రీడారంగంలో పథకం సాధించడానికి కృషిచేసిన గురు శిష్యులు ఇద్దరు వరంగల్ వాస్తవ్యులే కావడం గర్వకారణం అని అన్నారు. జిల్లా వాసులైన ఇరువురు క్రీడలకు ఆణిముత్యాలు లాంటి వారని, వారి ప్రతిభ నేటి యువతకు స్ఫూర్తి దాయకం అవ్వాలని జిల్లా కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో డివైఎస్ఓ సత్యవాణి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ కైలాష్ యాదవ్, జిల్లా కోకో అసోసియేషన్ సెక్రటరీ శ్రీశైలం, జిల్లా క్రికెట్ కోచ్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక కాలనీ అభివృద్ధి కమిటీ సమావేశం



**వరంగల్ సిటీ, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి):**

నగరంలోని 43వ డివిజన్ నాయుడు పంపు వినాయక కాలనీ అభివృద్ధి కమిటీ కార్యవర్గ సమావేశం మంగళవారం స్థానిక వరసిద్ధి వినాయక దేవాలయంలో నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు పోలుసాని సుభాష్ రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కార్వార్య సభ్యులందరూ పాల్గొని కాలనీ అభివృద్ధిపై చర్చించడం జరిగింది. కార్యవర్గం ఏర్పాటయి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ఏడాదికాలంలో కాలనిలో జరిగిన అభివృద్ధి పనులపై హర్షం వ్యక్తం చేయడం జరిగింది. కాలనీలో ప్రతి సంవత్సరం ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని తీర్మానం చేశారు. కాలనీ అభివృద్ధి కమిటీ తీసుకునే నిర్ణయాలపై ప్రతి ఒక్కరూ కష్టపడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుభాష్ రావు, భాస్కర్, శ్రీనివాస్, నరసయ్య, కరుణాకర్, కుమారస్వామి, అమర్, జమీయుద్దీన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ , దసరా ఉత్సవాల ఏర్పాటను పరిశీలించిన చైర్మన్, కమిషనర్





**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, అక్టోబర్ 8 :**

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించుటకు మంగళవారం రోజున శ్రీయుత మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ సేగ్గం వెంకటరాణి సిద్ధు, మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్ మరియు కౌన్సిలర్లు అందరూ కలిసి పట్టణంలో గల అంబేద్కర్ స్టేడియం నందు బతుకమ్మ ఉత్సవాలు మరియు దసరా రోజున రావణాసుర వద కార్యక్రమం ఘనంగా నిర్వహించుటకు సమస్త పాలకవర్గ సభ్యుల చొరవతో సింగరేణి యాజమాన్యానికి లేఖ సమర్పించి మరియు అంబేద్కర్ స్టేడియం నందు పనులను పాలకాయ కొట్టి ప్రారంభించడం జరిగినది. మరియు పట్టణం లో వివిధ వార్డు లలో బతుకమ్మ ఉత్సవాలు జరుగు ప్రదేశాలను చూసి లెవెలింగ్ మరియు ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిలర్లు ,మున్సిపల్ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కామ్రేడ్ గుర్రం.వెంకటేశ్వర్లు 14వ వర్ధంతి.

- బడుగు,బలహీన వర్గాల కోసం పోరాడిన అమరజీవి.



**వెంకటాపురం అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం అమరజీవి కామ్రేడ్ గుర్రం.వెంకటేశ్వర్లు14వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి కుటుంబ సభ్యులు,సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల.వెంకటరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల.వెంకటరెడ్డి,దివంగత నేత గుర్రం.వెంకటేశ్వర్లు సోదరుడు గుర్రం.పుల్లారావు మాట్లాడుతూ...అస్తమించిన ఎర్ర సూరీడు గుర్రం. వెంకటేశ్వర్లు ఈ మండలంలో సిపిఎం పార్టీ ఎదుగుదలకు ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు.ఈ ప్రాంత ఆదివాసీలు,బుడుగు బలహీణవర్గాల అభ్యున్నతి కోసం అనేక ఉద్యమాలు చేశారని అన్నారు.ఉన్నత కుటుంబంలో జన్మించినా శ్రమజీవుల కోసం వారి అభ్యున్నతి కోసం పాటు పడేవారని తెలిపారు.కామ్రేడ్ గుర్రం వెంకటేశ్వర్లు మరణం ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీ కి తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు దావూద్, వాసు,మండల కార్యదర్శి కుమ్మరి.శ్రీను,చారి, ఆదినారాయణ,రాములు,పుల్లారావు,నాగేశ్వరరావు,మాణిక్యం,ప్రసాద్ ,బాబురావు,ఇర్ప.శ్రీను,రాము,కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా40 మందికి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు



**గంగారం అక్టోబర్ 8 ( ప్రజా జ్యోతి)**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏ.బి ఫంక్షన్ హాల్ నందు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా నందు గంగారం మండలం నుండి అత్యధికంగా 110 మంది నిరుద్యోగ యువత హాజరైనారు.వీరిలో 45 మంది వివిధ కంపెనీలలోఉద్యోగాలు సాధించారు ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన పలువురు అభ్యర్థులు గంగారం ఎస్సై రవికుమార్ గారికి మరియు గూడూరు సిఐ బాబురావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఏజెన్సీ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని జాబ్ మేళా నిర్వహించిన ఎస్పీ గారికి రుణపడి ఉంటామని తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు

**ఆత్మకూర్,అక్టోబర్08(ప్రజాజ్యోతి):**

మండలంలోని,చౌల్లపల్లి గ్రామనికి చెందిన ఆరె కుల బంధువులు సోలెంక రమ,ఇటుకాల నిర్మల పిడుగుపాటుకు అకాల మరణం చెందిన విషయం తెలిసిందే..కాగా విషయం తెలుసుకున్న ఆరె సంక్షేమ సంఘం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు మంగళవారం రోజున చౌల్లపల్లి గ్రామాన్ని సందర్శించి బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించడం జరిగింది.అనంతరం ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు హింగే శివాజీ,ఆత్మకూర్ మండల అధ్యక్షులు గువ్వాడి సాంబయ్య మాట్లాడుతూ..సొలెంక రమ,ఇటుకాల నిర్మల కుటుంబాలు ఆర్థికంగా వెనకబడి ఉన్నాయని,వారి మరణంతో ఆ కుటుంబాలు ఆర్థికంగా ఎంతో కృంగి పోవడం జరిగిందని,బాధిత కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విపత్తుల నిధి నుండి ఒక్కొక్క కుటుంబానికి కనీసం 20,00,000(ఇరవై లక్షలు)ఆర్థిక సహాయం తక్షణమే అందించి కుటుంబ సభ్యులలో ఒకరికి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగం కల్పించి భవిష్యత్తుపై భరోసా కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది.బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకూ స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ



సంఘం హనుమకొండ జిల్లా నాయకులు కొల్లూరి కందేరావు,పేర్వాల లింగమూర్తి,కుడ్ల మనోహర్ రావు,తుమ్మనపల్లి రామేశ్వర రావు,సావురి రాజేశ్వర్ రావు,సిరిసే చందర్ రావు,గురజాల నిరంజన్ రావు,సుకినే సుధాకర్,హింగే భాస్కర్,అంబీరు శ్రీనివాస్ ఆత్మకూర్ మండల నాయకులు అదర్సాండి చందర్ రావు,మోరె రాజేశ్వర్ రావు,మోరె రాజు,తదితరులు పాల్గొన్నారు

# కబడ్డీ ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్న కుడా చైర్మన్..





- పరకాల టీమ్ ఫస్ట్ ప్రైజ్
- ఐదు మండలాల పరిధిలో పోటీలు

**ఆత్మకూరు, అక్టోబర్ 08, (ప్రజా జ్యోతి):**

ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో ఐదు మండలాల పరిధిలో కబడ్డీ పోటీలు నిర్వహించారు.కీ.శే. కీత ఐలయ్య స్మారకార్థం కబడ్డీ క్రీడా ఉత్సవాలు నిర్వహించారు. కాగా మంగళవారం ఫైనల్ లో నీరుకుళ్ల వర్సెస్ పరకాల టీమ్ లు తలపడ్డాయి. ఉత్కంఠ మ్యాచ్ లో పరకాల ఫస్ట్ ప్రైజ్, నీరుకుళ్ల సెకండ్ ప్రైజ్ గెలుపొందారు.చీఫ్ గెస్ట్ గా వరంగల్ కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు కోడెపాక కుమారస్వామి, జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ ఉడుత సంగీతా మహేందర్, అక్కల కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం రాజు కిత రాజు, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు, మండల ఉపాధ్యక్షులు వెన్నపురెడ్డి నాగరాజు సోషల్ మీడియా మండల ప్రెసిడెంట్ పిఏసిఎస్ డైరెక్టర్ ఉడుత రాజేందర్, ప్రదీప్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ సమీక్ష సమావేశం

- ముఖ్య అతిథిగా హాజరైన ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**వరంగల్ సిటీ, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి):**

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం 42వ డివిజన్ రంగశాయిపేటలో సభ్యత్వ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో- ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ బూత్ స్థాయి నాయకుల నుంచి రాష్ట్ర స్థాయి నాయకులు వరకు అందరూ ఈ యొక్క సభ్యత్వ నమోదుపై ప్రజలకు అవగాహన కల్పించి వేగవంతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తాళ్లపెల్లి అర్జున్ గౌడ్, జిల్లా నాయకులు కర్నె రవీందర్ మరియు శ్రీరామోజు మోహనా చారి, బక్కి రంజిత్, ఆరె కార్తీక్, కర్నె వాసుదేవ్, దారబోయిన అనిల్, రంజిత్,



రాజేంద్ర, బోయిని రాజు, దుబ్యాల అశోక్, మహిళా నాయకురాలు కత్తి సోని, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హక్కుల సాధనకై ఐక్యతగా అధ్యాపకులు పాటుపడాలి

**- బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ సుందర్ రాజు యాదవ్**



**శాయంపేట, అక్టోబర్ 8 ప్రజా జ్యోతి :**
బీసీ హక్కుల సాధనకై అధ్యాపకులంతా కలిసి రావాలని బీసీ జేఏసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు.హంటర్ రోడ్ లోని మాస్టర్ జీ కళాశాలలో వేణుమాధవ్ సభాధ్యక్షతన బీసీ అధ్యాపకుల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సుందర్ రాజు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధ్యాపకులు ఎంతో మంది విద్యార్థులకు రోల్ మోడల్ గా ఉన్నారని, అడుగడుగునా బీసీ అధ్యాపకులకు అన్యాయం జరుగుతుందనే విషయాన్ని ఈ గుర్తు చేశారు. బీసీలంతా ఐక్యంగా పనిచేస్తే మన హక్కులను సాధించడం చాలా సులభం అవుతుందని అన్నారు. బీసీ జేఏసీను ఏర్పాటు చేసి, ప్రతి సంఘాన్ని కూడా ఇందులో భాగస్వామ్యం చేసే దిశగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. బిసి అధ్యాపకుల సంఘమే కాకుండా వర్తక సంఘం,విద్యార్థి సంఘం, మహిళా సంఘం, అధ్యాపక సంఘం, డాక్టర్ల సంఘం,అడ్వకేట్ల సంఘం, వాకర్స్ అసోసియేషన్,ఈ విధంగా రకరకాల విభాగాలను ఇందులో వివిధ రకాల సంఘాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే బీసీ లెక్చరర్స్ ఫోరమ్ ను కూడా ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. విద్యా,ఉద్యోగ, ఉపాధి రంగాలను పరిగణలోకి తీసుకొని బీసీ హక్కుల కోసం అధ్యాపకులు ఏకమై ముందుకు నడిపించాలని కోరారు. బీసీల హక్కుల సాధనకై అనేక అవగాహన సదస్సులు నిర్వహించనున్నామని అన్నారు. ప్రతి కళాశాలకు వెళ్లి అధ్యాపకులను, విద్యార్థులను బీసీ లకు జరిగే అన్యాయాల పట్ల పట్ల చైతన్యం తీసుకురావాలని అన్నారు.గ్రేటర్ వరంగల్ లో సుమారు 300 వరకు కళాశాలలో ఉన్నాయని అందులో 3000 పైచిలుకు వరకు బీసీ అధ్యాపకులు పనిచేస్తున్నారని అన్నారు. వారందరినీ సమన్వయం చేసి అతి త్వరలో పెద్ద ఎత్తున ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈడబ్ల్యూఎస్ ద్వారా బీసీ విద్యార్థులు నష్టపోతున్నారని అన్నారు.ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో కూడా ఈడబ్ల్యూఎస్ వల్ల అనేకమంది యువతి, యువకులు ఉద్యోగ అవకాశాలను కోల్పోయారని అన్నారు. ఈ విషయాన్ని గ్రామస్థాయిలోకి తీసుకెళ్లి అవగాహన కల్పించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. "మనం పని కల్పించుకోవాలి", "పదిమంది బీసీ"లకు పని కల్పించాలి. ఆ దిశగా ముందుకెళ్లాలని అన్నారు. ఉన్నతంగా ఆలోచించినప్పుడే బీసీల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ప్రొఫెసర్ విజయ్ బాబు మాట్లాడుతూ.. రేపటి సమాజానికి మార్పు ఉపాధ్యాయులు అని రేపటి తరం కోసం అధ్యాపకులంతా పనిచేయాలని అన్నారు. ప్రతి తరగతి గదిలో చివరి ఐదు నిమిషాలు పిల్లలకి కెరీర్ గైడెన్స్ పైన అవగాహన కల్పించాలన్నారు. టీజీపీఎల్‌పి రాష్ట్ర అధ్యక్షుడు,బీసీ రాష్ట్ర నాయకులు పులి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..బీసీ నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. బీసీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తిరునహరి శేషు మాట్లాడుతూ ప్రతిరోజు అనేకమంది విద్యార్థులకు పాఠాలు చెబుతున్నటువంటి అధ్యాపకులు బీసీ హక్కులను కూడా విద్యార్థులకు తెలియపరిచి సంఘటితం చేయాలన్నారు.ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ మాట్లాడుతూ..రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం బీసీలను వాడుకుంటున్నారని, దీనిపైన విస్తృతస్థాయిలో చర్చలు జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు డాక్టర్ మోటె చిరంజీవి,తాడిశెట్టి క్రాంతి కుమార్,వీరస్వామి, చెరాల సూర్యనారాయణ, కృష్ణమూర్తి, సతీష్, డా.అనిల్,ప్రొ. సాంబయ్య,గూడూరు సుమన్, వీరగాని భాస్కర్,కాసర్ల మహేందర్,లక్ష్మణ్,శ్రీనివాస్,న్యాయవాది బంధ వివేకానంద పాటు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్





**- 2,500 మంది పైగా నిరుద్యోగ యువతి యువకులు హాజరు.**

**- 375 మందికి ఉద్యోగాలు, 612 మందికి ఇంటర్వ్యూలకు అవకాశాలు అందించిన మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ.**

**- దసరా పండుగ కు మీ కుటుంబసభ్యులకు ఉద్యోగం పొంది బహుమతి గా ఇవ్వండి**

**- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 08(ప్రజాజ్యోతి) :**
మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రెడ్జ్ ఐటీ గ్రూమింగ్ ఎక్సలెన్స్ వారి సహకారంతో మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని ఏబీ ఫంక్షన్ హాల్ నందు నిరుద్యోగ యువతకై నిర్వహించిన మెగా జాబ్‌మేళాను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. శనివారం ఉదయం పది గంటల నుండి ప్రారంభమైన ఈ మెగా జాబ్‌మేళాకు ముందుగా ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్న యువత పెద్ద సంఖ్యలో ఈ మేళాకు తరలిరాగా 45 పైగా వివిధ కంపెనీలకు చెందిన హెచ్.ఆర్‌లు వచ్చిన యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్వ్యూలు నిర్వహించిన అనంతరం తమ సంస్థల్లో పనిచేసేందుకు నియామక పత్రాలను అందించారు. ఈ మెగా జాబ్‌మేళాలో ఉద్యోగం సాధించిన యువతకు వివిధ కంపెనీలు నియామక పత్రాలను అందజేసారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జాబ్ మేళాకు తరలివచ్చిన యువతను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ... యువత తలుచుకుంటే సాధించలేనిదంటూ ఇది లేదు అన్నారు.. అలాగే యువత ఖాళీగా వుండకుండా తన విద్యార్హతకు తగిన ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా, వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాలను సాధించడం సులవుతుందని యువతకు వచ్చిన అవకాశాలను అందిబుచ్చుకొని ముందుకు సాగిపోవాలని, ప్రపంచంలో ఎంతో మంది మేధావులు, వ్యాపారస్తులు వారికి లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని వారి అనుకున్న లక్ష్యాలను చేరుకున్నారు. ఇలాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకోని యువత ముందుకు సాగిపోవాలని ఎస్పీ తెలిపారు. అనంతరం ఈ జాబ్‌మేళాలో పాల్గొన్న యువతకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలను అందజేసారు. అందులో 25 మంది ఏజెన్సీ ప్రాంతం వారికీ ఉద్యోగాలు దక్కడం హర్షనీయం. ఈ కార్యక్రమములో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, టౌన్ డిఎస్పీ తిరుపతి రావు, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, హెచ్. ఆర్ మరియు వివిధ కంపెనీల సమన్వయ కర్త చందర్ కృష్ణతో పాటు వివిధ కంపెనీ చెందిన హెచ్.ఆర్, యువత పాల్గొన్నారు..

# నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్ సాంబయ్య



**శాయంపేట,అక్టోబర్8 ప్రజా జ్యోతి :**
పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన బిల్ల రాజేశ్వరి పండుగ సందర్భంగా హనుమకొండకు షాపింగ్ నిమిత్తం వెళ్లడం జరిగింది. షాపింగ్ ముగించుకొని తిరిగి స్వగ్రామం వెళ్ళే క్రమంలో పరకాల బస్టాండ్ లో పరకాల డిపోకు చెందిన మొగుళ్ళ పల్లి, జమ్మికుంట ఆర్టీసీ సర్వీస్ బస్సును ఎక్కడం జరిగింది. స్వగ్రామం నాగారం రాగానే రాజేశ్వరి సుమారు 2.5 లక్షల విలువ గలిగిన బంగారు వెండి ఆభరణాలతో పాటు 30 వేల రూపాయల నగదు ఓ సెల్ ఫోన్ కలిగిన బ్యాగును పొరపాటున బస్సులో వదిలి వెళ్లిపోయారు. ట్రిప్పు ముగించుకొని జమ్మికుంట నుంచి తిరుగు ప్రయాణంలో బస్సులో బ్యాగులు గుర్తించిన కండక్టర్ కోడపాక సాంబయ్య బంగారు వెండి ఆభరణాలు నగదు గలిగిన బ్యాగును ఆర్టీసీ పరకాల డిపో అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి ద్వారా రాజేష్ గారికి అందజేయడం జరిగింది. దీంతో కండక్టర్ సాంబయ్య నిజాయితీపట్ల ఆర్టీసీ అధికారులు, రాజేశ్వరి కుటుంబ సభ్యులతో పాటు పలువురు అభినందిస్తున్నారు.

## ఆడపిల్లలను రక్షించుకుందాం గోడ పత్రికల ఆవిష్కరణలో జిల్లా ఎస్పీ రామనాథ్ కేకాన్ ఐపీఎస్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 08(ప్రజాజ్యోతి) :**
సిడబ్ల్యుసి చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 'ఆడ పిల్లలను బతికించుకుందాం' గోడపత్రికలను గౌరవనీయులు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో బతుకమ్మలను ఏ విధంగా అయితే మనము బతికించుకుంటున్నామో అదేవిధంగా ఆడపిల్లలను కూడా రక్షించుకోవాలని ఆడపిల్లలపై జరిగే అత్యాచారాలను నిర్మూలించాలని, భ్రూణ హత్యలద్వారా ఆడపిల్లలను చంపకుండా చూడాలని, ఆడపిల్లల నిష్పత్తిని పెంచాలని సమాజంలో ఆడపిల్లలకు గౌరవాన్ని అందించాలని వారిని అన్ని రంగాలలో ఎదిగే విధంగా మనం తోడ్పాటున అందించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. డాక్టర్ నాగవాణి మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టనిద్దాం బతకనిద్దాం చదవనిద్దాం వారికి చక్కటి భవిష్యత్తును ఇద్దాం రేపటి సమాజానికి తల్లిని చెల్లిని స్నేహితురాలిని అందిద్దామని తెలిపారు ఈ కార్యక్రమంలో సి డబ్ల్యు సి మెంబర్స్ డాక్టర్ డేవిడ్ డాక్టర్ అశోక్ పాల్గొన్నారు.

## "తరుణి స్వచ్ఛంద సంస్థ"..ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**-పూలనే గౌరమ్మగా భావించి..చేసుకునే తొమ్మిది రోజుల మహా ఉత్సవం బతుకమ్మ**

**-సంగెం మండల కో-ఆర్డినేటర్ రణధీర్**





**సంగెం,అక్టోబర్08(ప్రజాజ్యోతి):**

బతుకమ్మ సంబరాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని,తరుణీ స్వచ్ఛంద సంస్థ సంగెం మండల కో-ఆర్డినేటర్ రణధీర్ అన్నారు.మంగళవారం రోజున మండలంలోని మొండ్రాయి గ్రామంలో క్లస్టర్ కో ఆర్డినేటర్ బైకాని భవాని ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలను జరుపుకున్నారు.విద్యార్థినీలు, తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఏర్పాటు చేసిన ప్రాంతంలో బతుకమ్మ ఆడారు.గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.విద్యార్థినులు బతుకమ్మతో పాటు కోలాటం వేశారు.ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ రణధీర్ మాట్లాడుతూ..పూలను పూజించే అత్యంత అరుదైన సంబురం బతుకమ్మ అని,ప్రకృతిలోనే పరమాత్మున్ని చూసుకుని..పూలనే గౌరమ్మగా భావించి..చేసుకునే తొమ్మిదిరోజుల మహా ఉత్సవం బతుకమ్మ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వాలంటీర్ గుగులోత్ మంజుల,విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పతకాలు**

**-కాంగ్రెస్ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి**

**బచ్చన్నపేట అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):**



ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి అన్నారు.మంగళవారం బచ్చన్నపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నేడు వాటి అమలుకు ప్రణాళికబద్ధంగా కృషి చేస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ వారి జీవితాల్లో ఆర్థిక అభ్యున్నతి చేస్తున్నామని పేర్కొన్నారు.త్వరలోనే నూతన రేషన్ కార్డులు అందించబోతున్నామని తెలిపారు. చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల సంరక్షణ కోసమే ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)మహేందర్ జీ :**



తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ములుగు జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)మహేందర్ జీ అన్నారు.మంగళవారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ నేతృత్వం, టిఎన్జీఓస్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ బతుకమ్మ ఉత్సవంలో మహిళా ఉద్యోగులు, ఐసిడిఎస్ ములుగు ప్రాజెక్టు అంగన్ వాడీ టీచర్స్ వివిధ రూపాల్లో అలంకరించిన బతుకమ్మలతో వచ్చి బతుకమ్మ పాటలు పాడి, ఆడి కలెక్టరేట్ కు పండుగ శోభను తీసుకువచ్చారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ మాట్లాడుతూ..ములుగు జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ,దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవని,తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు బతుకమ్మ పండుగలో కనబడుతున్నాయని అన్నారు.బతుకమ్మ అంటే ఒక శక్తి.శక్తిని పూల ద్వారా పూజిస్తూ తెలంగాణలో బతుకమ్మ పండుగ జరుపుకుంటున్నామని, ప్రతిరోజు మహిళలకు ఒక పండుగ రోజు కావాలని,ఈ ఉత్సవాల్లో భాగం కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి అదనపు కలెక్టర్ సంపత్ రావు,జిల్లా కలెక్టరేట్ ఏఓ రాజుకుమార్, ములుగు మండల తహశీల్దార్ విజయ్ భాస్కర్,ఐసిడిఎస్ డిడబ్ల్యు ఓ శిరీష,టిఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, జిల్లా కార్యదర్శి మేడి చైతన్య,అసోసియేషన్ అధ్యక్షుడు రాజేశ్వర్ రావు, కోశాధికారి లాల్ నాయక్, తెలంగాణ అంగన్ వాడీ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత,జిల్లా మహిళా ఉద్యోగులు ఐసిడిఎస్ ములుగు ప్రాజెక్టు అంగన్ వాడీ టీచర్లు,హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

**- జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే IPS.**

**భూపాలపల్లి టౌన్,ప్రజాజ్యోతి,అక్టోబర్8 :**



తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మని,జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే IPS అన్నారుమంగళవారం,జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎస్పీ కిరణ్ ఖరే దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని మహిళ పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా పోలీసు ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులతో ఎస్పీ కిరణ్ ఖరే, ఎస్పీ సతీమణి దిశా ఆటపాటలతో బతుకమ్మ ఆడి సంబరాలు చేశారు. బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో మహిళ పోలీస్ అధికారులు, కుటుంబ సభ్యులు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పూలనే దేవుడిలా భావిస్తూ బతుకమ్మ ఉత్సవాలు జరపడం కేవలం మన రాష్ట్రంలోనే ఉందన్నారు. పండగ వాతావరణంలో తీరొక్క పూలతో కలర్ ఫుల్ గా జరుతున్న ఉత్సవాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే పండుగ బతుకమ్మను అత్యంత వైభవంగా జరుపుకోవాలన్నారు. జిల్లా ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మ జరుపుకుంటారన్నారు. ప్రకృతితో మమేకమయ్యే పండుగ బతుకమ్మ అని కొనియాడారు. ప్రపంచంలో పూలను పూజించే సంస్కృతి తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, కష్టాలను తొలగించాలని గౌరమ్మను ప్రార్థిస్తున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆపరేషన్ బోనాల కిషన్ దంపతులు, భూపాలపల్లి, కాటారం, డిఎస్పీలు ఏ సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు, భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# తెలంగాణ పూల పండగ బతుకమ్మ పండుగ

**- ములుగు జిల్లా ఎస్పీ శబరీష్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**



తెలంగాణ పూల పండగ బతుకమ్మ పండుగ అని ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ అన్నారు.మంగళవారం సాయంత్రం ములుగు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మహిళా పోలీస్ ఉద్యోగులతో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ..తెలంగాణ ఆచార,సంప్రదాయాలకు ప్రతీక మన ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటే పూల వేడుక బతుకమ్మ పండుగ అని,బతుకమ్మ పండుగను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు.మహిళ పోలీస్ ఆడబిడ్డలందరూ ఆడి పాడి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారని తెలిపారు.ములుగు జిల్లా పోలీస్ ఆడబిడ్డలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం,ములుగు డిఎస్పీ రవీందర్,ములుగు, పస్ర సిఐలు శంకర్, రవీందర్,జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, మహిళా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీ ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు.





**- మెరుగైన వైద్యం కోసం భద్రాచలం తరలింపు.**

**- ప్రాణాలు పోతున్న పట్టించుకోరా అంటూ ప్రజల ఆగ్రహం.**

**వెంకటాపురం అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని ఉప్పేడుగొల్లగూడెం గ్రామ సమీపంలో అతి వేగంగా వచ్చిన లారీ వెంగళరావుపేట గ్రామానికి చెందిన సాధనపల్లి. నాగేశ్వరరావు అనే వ్యక్తిని ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన గురించి గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి సుమారు 7 గంటల ప్రాంతంలో సాధనపల్లి.నాగేశ్వరరావు అనే వ్యక్తి చర్ల-వెంకటాపురం ప్రధాన రహదారిపై వెళుతుండగా అతి వేగంగా వచ్చిన ఇసుక లారీ ఢీకొనడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి గమనించిన గ్రామస్తులు ప్రణాపయస్థితిలో ఉన్న ఆ వ్యక్తిని హుటాహుటిన వెంకటాపురం ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించగా ప్రధమ చికిత్స అందించిన వైద్యులు కండిషన్ సీరియస్ గా ఉందని మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ప్రభుత్వ హాస్పిటల్ కి పంపించారు. రాత్రి,పగలు తేడా లేకుండా ఇసుక లారీలు అధికంగా తిరగడంతో గ్రామాలలోని ప్రజలు ఎప్పుడు ఏం జరుగుతుందో అని భయభ్రాంతులకు గురవుతున్నారు.లారీ డ్రైవర్లు మద్యం సేవించి అతివేగంగా లారీలను నడపడంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, అప్పుడప్పుడు ఇలాంటి ప్రమాదాలు వల్ల ప్రాణాలు కూడా కోల్పోవాల్సి వస్తుందని ప్రజలు చర్చించు కుంటున్నారు.కొద్దిరోజుల క్రితం యోగిత నగర్ గ్రామం వద్ద నాగుల.చందర్రావు అనే వ్యక్తి యాక్సిడెంట్ వల్ల చనిపోవడం జరిగింది.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారుల చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.వ్యక్తిని లారీ ఢీ కొట్టిన విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

# మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**- వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు**

**హన్మకొండ, అక్టోబర్08(ప్రజా జ్యోతి):**

హన్మకొండ జిల్లా హాసన్ పర్తి మండల కేంద్రము లోని పెద్ద చెరువులో మంగళవారం ముదిరాజ్ కులస్తులు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులతో కలిసి హాసన్ పర్తి చెరువులో 80 వేల పిల్లలకు గాను తొలివిడతగా 40వేల చేప పిల్లలను జిల్లా మత్స్యశాఖ అధికారిని నాగమణితో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేప పిల్లలను చెరువులో వదిలారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగలా జరుపుతున్నదని అన్నారు.ముదిరాజ్ కులస్తులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు.గత పాలకులు ప్రచార ఆర్భాటం తప్ప మత్స్యకారులను ఆదుకున్నది ఏమీ లేదని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక కార్య చరణతో చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ మత్స్యకారుల సంక్షేమానికి పాటుపడుతున్నాదని అన్నారు.దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులో చేపలను పెంచడానికి చేప పిల్లలను ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో పంపిణీ చేస్తున్నదని అన్నారు.అధిక మొత్తంలో చేపలు పెంపకం చేయడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో చేప



పిల్లలను పంపించడం జరుగుతుందని అన్నారు.మత్స్యకారులు ప్రత్యేక శ్రద్ధతో చెరువులలో కుంటలలో చేపల పెంపకం చేయాలని, పెరిగిన చేపలను అమ్మకం చేసి మత్స్యకారులు ఆర్థికంగా బలోపితం కావాలని కోరారు.చేపల వేట కోసం వెళ్లిన మృత్యువాత పడిన మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మత్యశాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముదిరాజ్ కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో ఘనంగా ఇంద్రసేనారెడ్డి జన్మదిన వేడుకలు

**హన్మకొండ, అక్టోబర్08(ప్రజా జ్యోతి):**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలొ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్యలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు సంతాజి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు,సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, గొర్రె మహేందర్, బొల్లె పోగు రమేష్, శనిగరపు వెంకటేష్, అంబాల శ్రీకాంత్, హింగె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# రుద్రేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హన్మకొండ, అక్టోబర్8(ప్రజా జ్యోతి):**

హన్మకొండ చారిత్రాత్మక వేయి స్తంభాల ఆలయంలోని రుద్రేశ్వర స్వామి వారిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. రుద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం వేయి స్తంభాల ఆలయంలో నెలకొల్పిన దుర్గా మాత అమ్మవారికి ప్రత్యేకంగా నిర్వహించిన గాజుల పూజ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రుద్రేశ్వర స్వామి ఆశీస్సులు, దుర్గా మాత దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ప్రతీ ఒక్కరూ సుఖ శాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే ప్రశజలందరికి సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# ముస్లిం మత ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి..



**హన్మకొండ, అక్టోబర్08(ప్రజా జ్యోతి):**

ముస్లిం మత ప్రవక్త మొహమ్మద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి అని తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ , మిల్లత్ రాప్తా కమిటీ అధ్యక్షులు కుష్రోపాషా అన్నారు.గత వారం ఉత్తర ప్రదేశ్ ఘజియాబాద్ జిల్లాలో ఒక కార్యక్రమంలో భాగంగా నర్సింగ్ ఆనంద్ అను వ్యక్తి తన ప్రసంగంలో ముస్లిం మత ప్రవక్త మొహమ్మద్ ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారు ఇది దేశ ముస్లిం సోదరులను ఎంతగానో బాధించడం జరిగినది. దీనిని యావత్ దేశముస్లిం సోదరులు ముక్తకంఠంతో ఖండిస్తుంది అన్నారు. దానిలో భాగంగానే మత ముస్లిం సోదరులు అందరు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జ ను కలిసి చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలి.

**- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**



**హన్మకొండ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 08, ప్రజా జ్యోతి :**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఓపి విభాగంతో పాటు వైద్యులు, సిబ్బంది గురించి వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వాటికి సంబంధించిన రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్, టీకా గది, పేషంట్స్ వార్డ్, ఆరోగ్య కేంద్రం పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సేవల కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులు, వారి సహాయకులతో అక్కడ అందుతున్న వైద్య సదుపాయాలను గురించి కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలను అందించాలన్నారు. మందుల కొరత చూసుకోవాలని సూచించారు. ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఏవైన ఇబ్బందులు ఉన్నట్లయితే తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి, తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఎస్సీ ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటి గౌరవ అధ్యక్షులుగా సోద..



**పరకాల, అక్టోబర్ 08, ప్రజా జ్యోతి :**

రీజినల్ సెక్రెటరీ కే నాగయ్య ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ వరంగల్ రీజన్ పరకాల మున్సిపల్ చైర్మన్ సోద రామకృష్ణను పరకాల డిపోకు ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటికీ గౌరవ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక విద్యావేత్త రాజకీయ నాయకుడైన సోద రామకృష్ణను నియమించడం పట్ల వివిధ కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు. వీరుతో పాటు టీజీఎస్ ఆర్టీసీ పరకాల ఎస్సీ ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటి సెక్రటరీ ప్రసాద్, లౌడియా గోవర్ధన్ గౌరవ అధ్యక్షులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్వైజర్ పి. సూరయ్య, ఎడిసి మాణిక్యం ఏసు దాసు, బి మోహన్ పాల్గొని గౌరవ అధ్యక్షులను అభినందించడం జరిగింది.

# కలెక్టరేట్ ఆవరణంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..





**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే లు, కలెక్టర్...**

**హన్మకొండ, అక్టోబర్08(ప్రజా జ్యోతి):**

టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి , వర్ధన్నపేట ఎమ్మెల్యే కే అర్ నాగరాజు ,జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి , టీఎన్జీవోస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ అధికారులందరు ఐక్యమత్యంతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.బతుకమ్మ దసరా అనగానే రాష్ట్రంలో మొదటి గుర్తొచ్చే పేరు వరంగల్ నగరం రాణి రుద్రమదేవి ఆశయ వారసుల ఖిల్లాగా పేరొందిన వరంగల్ జిల్లాలో వేడుక ఏదైనా సంబరం బంధాలు, బాంధవ్యాలు కలగలిపే వేడుక బతుకమ్మ పండుగ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.టీఎన్జీవోస్ సభ్యులు ముఖ్య అతిథులను సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆయా శాఖల అధికారులు, కుటుంబ సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి బండ్ పై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





**- వాకర్స్ తో కలిసి బండ్ మొత్తం పరిశీలించిన ఎమ్మెల్యే**

**- నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలనీ అధికారులకు ఆదేశాలు**

**- భద్రకాళి చెరువు, బొంది వాగు నాలా పరిశీలన**

**- గుఱ్ఱెపు డెక్క తొలగింపుపై త్వరతిగతిన చర్యలకు ఆదేశాలు**


**హన్మకొండ, అక్టోబర్08(ప్రజా జ్యోతి):**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 31వ డివిజన్ న్యూ శాయంపేట భద్రకాళీ బండ్ పై వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పర్యటించారు. ఉదయం వేళ వాకర్స్ తో కలిసి భద్రకాళి బండ్ ఆవరణ మొత్తం పరిశీలించారు.బొంది వాగు నాలా డైవర్షన్ పై ప్రత్యామ్నాయ మార్గం చేయాలనీ తెలిపారు. నగర ప్రజలకు ఆహ్లాదకరమైనా వాతావరణం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని చెరువులను ఆక్రమణకు గురికాకుండా చూడాల్సిన అవసరం ప్రజలపై కూడా ఉన్నదని తెలిపారు. భద్రకాళి బండ్ సుందరికారణ పనులు వేగవంతం చేయాలని, భద్రకాళి చెరువు పరిసరా ప్రాంతం ఆక్రమణకు గురికాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భద్రకాళి చెరువులో గుర్రపు డెక్క తక్షణమే అధికారులు అప్రమత్తం కావాలని పిలుపునిచ్చారు. బతుకమ్మ పండుగ సమీపించిన వేళ భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని కోరారు.వాకర్స్ తో సరదాగా ముచ్చటించారు.అనంతరం 31 వ డివిజన్ కనక దుర్గా కాలనీలోని కనక దుర్గ దేవాలయం అభివృద్ధి లో భాగంగా రోడ్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు,మాజీ కార్పొరేటర్ శివశంకర్, డివిజన్ అధ్యక్షులు సురేందర్, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# దీప్తి జీవన్ జి ని అభినందించిన కలెక్టర్ ప్రావీణ్య.

**హన్మకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 08, ప్రజా జ్యోతి :**

ఇటీవల ప్యారిస్ లో జరిగిన పారా ఒలింపిక్స్ లో కాంస్య పతకం సాధించిన పారా అథ్లెట్ దీప్తి జీవన్ జి కి హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అభినందనలు తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ ప్రావీణ్యను పారా ఒలింపిక్ పతక విజేత దీప్తి జీవన్ జి, తల్లి ధనలక్ష్మి, కోచ్ నాగపురి రమేష్, తదితరులు కలిశారు. ఈ సందర్భంగా దీప్తి జీవన్ జికి కలెక్టర్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. దీప్తి జీవన్ జి, నాగపురి రమేష్ లను శాలువాలతో కలెక్టర్ సత్కరించారు. ఒలింపిక్స్ లో కాంస్య పతకం సాధించి దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటారని దీప్తి జీవన్ జి ని కలెక్టర్ ప్రశంసించారు. మరిన్ని అంతర్జాతీయ పతకాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడాధికారి అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# రెడ్ క్రాస్ సొసైటీ ఆవరణంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు





**- ప్రపంచానికే ఆదర్శం మన బతుకమ్మ పండుగ**

**- రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి**

**హన్మకొండ, అక్టోబర్08(ప్రజా జ్యోతి):**

హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ ప్రాంగణంలో బతుకమ్మ వేడుకల్లో భాగంగా బతుకమ్మ సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రెడ్ క్రాస్ సొసైటీ మహిళా సిబ్బంది, రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గం పాల్గొని బతుకమ్మ పాటలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సిబ్బంది బతుకమ్మ పాటలు పడుతూ నృత్యం చేసినారు. అనంతరం పాల్గొన్న మహిళా సిబ్బంది అందరికి పాలకవర్గం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచానికే ఆదర్శం మన బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయానికి బతుకమ్మ ఆట ప్రతీక అన్నారు. తెలంగాణాలో పూలను పూజించే అతిగొప్ప సంప్రదాయం బతుకమ్మ పండుగని, మహళలు అత్యంత భక్తి పారవశ్యంతో జరుపుకొనే వేడుకలు ప్రతి సంవత్సరం రెడ్ క్రాస్ సొసైటీ లో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ సిహెచ్. సంధ్యారాణి, చెన్నమనేని జయశ్రీ, విజయచందర్ రెడ్డి సతీమణి సుధీష్ణ, రెడ్ క్రాస్ సిబ్బంది జి. సునీత, శిరీష, కరుణ శ్రీ, స్వప్న, కల్పనా, విజయ, సౌందర్య, కె. స్వప్న, సమ్మక్క, సుజాత, లత తదితరులు పాల్గొన్నారు.

# హర్యానాలో బిజెపి గెలుపు...

**-సంబరాలలో పరకాల బిజెపి నాయకులు.**

**పరకాల, అక్టోబర్ 08, ప్రజా జ్యోతి :**

హర్యానా రాష్ట్రంలో మూడవసారి బిజెపి ప్రభుత్వం రావడంతో పరకాల పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షులు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో బస్టాండ్ కుడలిలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. సీట్లు పంపిణీ చేసి జై బిజెపి జై మోడీ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు మాట్లాడుతూ దేశంలోనే మూడోసారి ప్రధానమంత్రి అయిన నరేంద్ర మోడీ దేశ ఆర్థిక వ్యవస్థను దేశ పేరు ప్రతిష్టలను ప్రపంచ పటంపై భారత జాతి గౌరవాన్ని నిలబెట్టారని, ఆయన చేస్తున్న అభివృద్ధికి హర్యానా ప్రజలు పట్టం కట్టారని అన్నారు. ప్రత్యేకంగా హర్యాన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మేకల రాజు వీరు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు బెజ్జకి పూర్ణ చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతులాలు, కార్యదర్శి ఎర్రం రామన్న, అసెంబ్లీ కన్వీనర్ ములుక ప్రసాద్, నడికూడ మండల అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, రూరల్ అధ్యక్షుడు ముష్క దేవేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్,



సుర సంతోష్, పరకాల మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, సంఘ పురుషోత్తం, మంతెన సంతోష్, మాచబోయిన బాబన్న, సీనియర్ నాయకులు దగ్గు విజేందర్ రావు, మారేడుగొండ భాస్కరాచారి, పావుశెట్టి శ్రీనివాస్, బండి రవి, దారుణ నారాయణదాసు తదితరులు పాల్గొన్నారు.

# పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలి.

**-సోద అనిత రామకృష్ణ.**

**పరకాల, అక్టోబర్ 08, ప్రజా జ్యోతి :**

పరకాల పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆనందముగా నిర్వహించుకునే సద్దుల బతుకమ్మ మరియు విజయ దశమి దసరా పండుగలను నిర్వహించుకోవాలని పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ అన్నారు. వారు మాట్లాడుతూ గురువారం రోజున "సద్దుల బతుకమ్మ" శనివారము రోజున "విజయదశమి దసర"పండుగలను ప్రభుత్వ పక్షమున స్థానిక కుంకుమేశ్వర స్వామి దేవస్థానము ప్రాంగణము ఖాళీ స్థలం ప్రస్తుత పశువుల సంత స్థలములో నిర్వహించబడుకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, మున్సిపల్ పాలకవర్గం పండితుల సూచనలతో ఏర్పాట్లు నిర్వహించడం జరిగింది. కావున ప్రజలందరూ ఆనందంగా పండుగలను జరుపుకొని సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.



# సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలి.

**అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీ, ఎమ్మెల్యే.**



**పరకాల, అక్టోబర్ 08, ప్రజా జ్యోతి :**

ప్రశాంత వాతావరణంలో సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలు నిర్వహించుకోవాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య అన్నారు. మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల నియోజకవర్గంలోని అన్ని మండలాల, మండల సమన్వయ కమిటీ సభ్యులతో ఎంఎల్ఏ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో అత్యంత వైభవంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ, దసరా పండుగకు గ్రామాల్లో ప్రస్తుతం ప్రజా ప్రతినిధులు లేనందున మీరే పూర్తి బాధ్యతలు తీసుకొని గ్రామాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగలను కుటుంబ సభ్యులతో కలిసి ప్రజలు సుఖసంతోషాలతో జరుపుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

# పేకాట రాయులు అరెస్ట్...



**పరకాల, అక్టోబర్ 08, ప్రజా జ్యోతి.**

పులిగిల్ల గ్రామ శివారులో చెరువు సమీపంలో కొందరు వ్యక్తులు మూడు ముక్కలాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంతో అక్కడికి వెళ్లగా చెట్టు కింద 9 మంది మూడు ముక్కలాట ఆడుచున్నారు. వారు మమ్మల్ని చూసి ఐదుగురు వ్యక్తులు పారిపోగా నలుగురు వ్యక్తులు దొరికినారు. వారి వద్ద నుండి 11200 రూపాయలు, నాలుగు మొబైల్ ఫోన్లు, ఏడు వాహనాలను పరకాల పోలీస్ స్టేషన్కు తరలించి వారిపై కేసు నమోదు చేసినట్లు పరకాల సిఐ క్రాంతి కుమార్ తెలిపారు. నిందితులను పట్టుకున్న సిబ్బందిని సిఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.